# పరిపూర్ణ విశ్వాసము

మా పరలోకపు తండ్రీ, ఈ రాత్రి మా ఉద్దేశ్యం అదే. నమ్మడానికి మాత్రమే, కేవలం ప్రభువైన యేసును నమ్మడానికి మాత్రమే మేము కూడుకొనియున్నాము. ఈ రాత్రి, వ్యాధులు మరియు బాధలు గలవారు, ఇక్కడ ఉన్నారు, మరియు మేము ఈ రాత్రి రోగులయొక్క స్వస్థత కొరకు మరియు గాయపడిన శరీరముయొక్క స్వస్థత కొరకు మా—మా—మా ప్రార్థనా కూడికను అంకితం చేశాము. ఇప్పుడు, ఇంతక్రితమే ఆ గాయకుడు, *అప్పుడు యేసు వచ్చెను,* అనే ఆ చక్కని పాటను పాడినరీతిగా, ప్రభువా, నీవు ఈ రాత్రి మా కొరకు రంగం మీదకి వచ్చి, మరియు బలహీనులందరినీ స్వస్థపరచుదువు గాక, మరియు ఈ రాత్రి మా మధ్యలో ఒక్క బలహీనుడు కూడా ఉండకుండునుగాక. ప్రభువా, దీనిని అనుగ్రహించుము, మరియు మేము ఇప్పుడు వాక్యము వైపు చూస్తుండగా ఈ ఘడియ కొరకు సరిపడా విశ్వాసమును మేము కనుగొనేటట్లు మాకు సహాయం చేయుము. మేము దీనిని యేసు నామములో అడుగుచున్నాము. ఆమేన్.

2 (అవి ఎవరివి?) ఇక్కడ కళ్ళజోళ్ళు ఉన్నవి, ఎవరో వాటిని పోగొట్టుకున్నారు, మరియు అవి సంఘములో దొరికినవి. ఎవరైనా...ఒకవేళ అవి మీవైనయెడల, మంచిది, అవి ఇక్కడ వేదికపై, ప్రసంగ వేదిక మీదనున్నవి.

3 ఇప్పుడు, చాలామంది పనిచేస్తున్నారని నాకు తెలుసు, వారు ఇంటికి త్వరగా వెళ్ళవలసియున్నది, మరియు కావున నేను ఎక్కువసేపు మాట్లాడను; మరియు పిదప రోగుల కొరకు ప్రార్థించుటకు ఒక ప్రార్థనా వరుసను కలిగియుంటాను. సరిగ్గా ఇప్పుడే గదిలో ఉన్న వ్యాధితీవ్రత గల కొందరిని చూచుటకు—చూచుటకు అది నాకు ఒక అవకాశాన్నిస్తుంది, ఇప్పుడే లోపలికి వచ్చేముందు వారిని చూసాను, మరియు ఈ మధ్యాహ్నం కూడా కలిసాను. వారిలో కొందరు, నిజంగా, చాలా, చాలా దురవస్థలో మరియు భయంకరమైన స్థితిలో ఉన్నారు. మరియు నేను, ఫోన్‌లు చేసి కూడా, రోగుల కొరకు ప్రార్థిస్తూ ఉన్నాను. మన ప్రభువైన యేసుయొక్క హస్తము రోగులను మరియు బలహీనులను స్వస్థపరచడాన్ని చూస్తుండగా, ఆయన అసలు ఎంత అద్భుతమైనవాడు కదా!

4 ఇప్పుడు, మనము అంత తరచుగా ఈ స్వస్థతా కూడికలను నిర్వహించము, ఎందుకనగా మనము సాధారణముగా...మనమధ్య ఏదైనా అత్యవసరమైన కేసు ఉంటే, పరిశుద్ధాత్మ వచ్చి, మరియు వెంటనే దానిని వివేచిస్తాడు, మరియు దానిని తీసుకొని దాని గూర్చి ఏదైనా ఒకటి చెప్తాడు. పిదప ఆ మిగతావారు, ఏమిటి, మనము కేవలం...బహుశా అది అంత తీవ్రమైనది కాకపోవచ్చును, కావున దానిని మనము దాటివేస్తాము. మరియు ఈ రోజు ఇక్కడ రెండుసార్లు ఉండుటను బట్టి, మనము ఒక కూడికను రోగుల కొరకు ప్రార్థించడానికి అంకితం చేయాలని, నేను అనుకున్నాను. రోగులను స్వస్థపరచడాన్ని నేను నమ్ముతాను. అది బైబిలు గ్రంథపు ఆజ్ఞ అని నేను నమ్ముతాను. అది లేకుండా...దానిని కలుపకుండా, సంపూర్ణ సువార్తను మనము బోధించలేము.

5 ఇప్పుడు, ఇది...నాకు ఇంకా తెలియదు, ఈ రాత్రి నేను ఇంకా ఇంటికి ఫోన్ చేయలేదు, బహుశా వచ్చే ఆదివారానికి నేను మరలా ఇక్కడ ఉండటం సాధ్యపడవచ్చు. మరియు ఈ వారము మీకు—మీకు మానుండి ఏ సమాచారము రానియెడల, బిల్లీ మీకు తెలియజేయకపోతే (అతడికి ఈ వారంలో కొంచెం తరువాత తెలుస్తుంది), మీకు దాని గూర్చి చెప్పబడలేదంటే, అప్పుడు మరలా వచ్చే ఆదివారమున, మేము ఇక్కడ ఉంటాము; ఎందుకనగా అప్పుడు మీకు శ్రామిక దినోత్సవము రోజు వస్తుంది, మీరు చూడండి, విశ్రాంతి తీసుకొనుటకు, మరియు...లేదా ఇంటికి వెళ్ళడానికి ఉంటుంది. చూశారా? కావున దేవుని చిత్తమైతే, మేము ప్రయత్నిస్తాము. ఇప్పుడు, మంచిది, మీకు ఏమీ చెప్పబడలేదంటే...బిల్లీ మీకు ఒక కార్డును ఇస్తాడని, లేదా కూటములో ఏదో ఒక విధంగా మీకు చెప్తాడని నేను అనుకుంటున్నాను, కావున అతడు మీకు ఫోను చేయలేదంటే, అప్పుడు రానున్న ఆదివారము కొరకు—కొరకు నేను తిరిగి వస్తున్నట్లే. ఒకవేళ, సహోదరుడా నెవిల్, అది పర్వాలేదు అనుకుంటే, కూడికలలో ఒకటి? [సహోదరుడు నెవిల్ సహోదరుడు బ్రెన్హామ్ గారితో మాట్లాడుచున్నాడు—సంపా.] ఓ, అది మంచిది.

6 ఎవరైనా తెలుసుకోవాలనుకుంటే, ఇక్కడున్న, ఈ చిన్న కాలిన్స్. మరి ఏడు ముద్రల సమయములో, కీళ్ళవాత జ్వరముతోనున్న ఆ చిన్న అబ్బాయి, అతడు వెల్లకిలా పడుకొని ఒక ట్యూబు ద్వారా త్రాగవలసియుంటుందని; ఇక అది—అది అంతేనని వైద్యులు చెప్పారు. మరియు ఆ తల్లిదండ్రులు ఇంటి వద్దనుండి అతణ్ణి తీసుకువచ్చి, అతణ్ణి ఆ గదిలో ఉంచారు, అతని కొరకు ప్రార్థించాము. మరియు ప్రభువైన యేసు అతణ్ణి ఎంత సంపూర్ణముగా స్వస్థపరిచాడంటే, అతడు తిరిగి బడికి వెళ్ళాడు; మరియు దానిని గూర్చి ఆ అధికారులు వారిని పిలిపించారు. కావున అతణ్ణి చూసుకుంటున్న వైద్య నిపుణుడిని వారు పిలిపించారు, మరియు ఆమె...అతడు అలాంటి ఒక విషయాన్ని నమ్మలేకపోయాడు, మరియు వారు ఆ పిల్లవాణ్ణి పరీక్షించడానికి తీసుకొనివచ్చారు, అయితే అతడు సంపూర్ణంగా కుదుటపడి మరియు ఆరోగ్యంగా ఉన్నాడు. అంతట, యేసు వచ్చాడు, ఆ శోధకునియొక్క శక్తి అప్పుడు బ్రద్దలుచేయబడినది!

7 ఒక వింతైన విషయం, మీకు తెలుసా, ఈ రాత్రి ఆ పాటను పాడమని ఎవరో ఒకరిని నేను అడుగబోవుచున్నాను. మరియు నేను అక్కడ గదిలో పరిచర్య చేయుచుండగా, ఇదిగో అది వినిపించినది, ఇక్కడ బయట ఎవరో దానిని పాడుచున్నారు, అప్పుడు యేసు వచ్చెను. ఒకవేళ దానిని—దానిని పాడియుండకపోతే, నేను—నేను ఈ రాత్రి ప్రసంగించడానికి ముందు, దానిని పాడమని ఎవరినైనా అడిగియుండేవాణ్ణి. కావున, ఆయన—ఆయన సమస్త కార్యములను సరిగ్గా జరిగిస్తాడు.

8 ఇప్పుడు, మీలో, చాలా దూరం వెళ్ళవలసియున్న అనేకమంది ఉదయం వరకు వేచియుంటారు, మరియు ఆ—ఆ ప్రయత్నమును నేను—నేను అభినందిస్తున్నాను. మీలో కొంతమంది ఈ రాత్రికే వాహనము నడుపుకుంటూ ఇంటికి వెళ్తారు, ఎందుకనగా ఉదయమున, తెల్లవారే సమయానికి మీరు పనులకు వెళ్ళవలసియున్నారు, మరియు అది చాలా కష్టమని నాకు—నాకు తెలుసు. మరియు నేను ఆలోచించి, మరియు దానిని చూసినప్పుడు...

9 మీకు తెలుసా, నేను కూడా ఆందోళనకు గురౌతుంటాను; నేను భావోద్వేగానికి లోనౌతుంటాను. నేను ఎటువంటి ఒక పరిస్థితికి చేరుకుంటానంటే నేను...నాకు అట్లు కలుగజేసేది ఏమిటంటే, నేను బాగా అలసిపోయినప్పుడు ఆ తీవ్రమైన ఆందోళనకు నేను గురౌతాను, మరియు సాతానుడు వచ్చి నాతో ఇట్లు చెప్తుంటాడు, "ఏమిటి, నీ పట్ల ఎవ్వరూ శ్రద్ధ వహించరు. ఈ లోకంలో నిజంగా నీకు ఒక్క స్నేహితుడు కూడా లేడు, చూడు." మరియు ఆ విధంగా...

10 గుర్తుంచుకోండి, నేను శోధనను తప్పించుకోలేను. చూడండి, నేను దానిని జయించవలసియున్నాను. అప్పుడు నేను వెనుకకు తిరిగి, ఇలాంటి ఒక విషయాన్ని చూసినప్పుడు, నేను దానిని సరిగ్గా వాడి ముఖం మీదనే పెట్టి, ఇలా అంటాను, "మరి దాని సంగతి ఏమిటి?" జయించు—జయించుటకు అది నాకు సహాయపడుతుంది. "మరి దాని విషయం ఏమిటి?"

11 ఇక్కడ ఈ—ఈ మీటింగులో కూర్చొనియున్న, నాయొక్క ఒక స్నేహితునివలె ఉన్నది, అక్కడ ఒక—ఒక—ఒక తెగ ఉన్నది, దైవిక స్వస్థతను నమ్మని ఒక—ఒక తెగవంటి వారు, ఈ మధ్యనే ఈ యౌవ్వనస్థుని వద్దకు వచ్చి అతనితో ఇట్లన్నారు, "అక్కడ దైవిక స్వస్థత గురించి వారు బోధిస్తున్నటువంటి ఆ విషయములు, అసలు అలాంటిదేమీ లేదు."

12 మరియు మేము యాక్టన్ క్యాంపు స్థలములో ఉన్నప్పుడు, ఎవరైతే క్యాన్సరుతో మరణమౌతున్నారో, కెంటకీలో, సరిగ్గా ఆ వృద్ధ స్త్రీకి సమీపములో ఈ వ్యక్తి నివసిస్తాడు. మరియు ఆమెయొక్క సహోదరి తాను తీసుకున్న ఒక చేతి రుమాలును తన పర్సులో కలిగియుండి ఆ రాత్రి కూడికకు వచ్చినది, మరియు పరిశుద్ధాత్మ ఆ వెనుకనున్న ఆ స్త్రీని పిలిచాడు (మరి అంతకుముందెన్నడూ నేను ఆ దేశముకు వెళ్ళలేదు) మరియు "ఆమె అక్కడ, తన ఇంటి వద్దనుండి తీసుకొనివచ్చిన, ఒక చేతి రుమాలును, తన పర్సులో కలిగియున్నది, మరియు తన సహోదరి అక్కడ ఒక కొండ శిఖరముపై ఉండి, కడుపుకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నది. డాక్టర్లు ఆమెను విడిచిపెట్టేశారు" అని ఆమెతో చెప్పాడు. మరియు నేను ఇట్లు చెప్పాను, "వెళ్ళి, ఆ చేతి రుమాలును ఆ స్త్రీ పైన పెట్టు, ఏలయనగా **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, 'ఆమె బ్రతుకుతుంది.'" మరియు ఆ రాత్రే, అక్కడ ఆ పొరుగువారు సాల్వేషన్ ఆర్మీవారు వచ్చారని అనుకున్నారు, సహోదరుడు బెన్ అక్కడికి వెళ్ళి, దానిని పెట్టినప్పుడు...మరియు—మరియు అప్పుడు ఆ స్త్రీ ఎంత పరిపూర్ణముగా స్వస్థపరచబడినదంటే, ఆమె తన పనులతో పాటు తన పొరుగువారి పనులు కూడా చేస్తుంది.

13 కావున ఈ యౌవ్వనస్థుడు, ఆ విషయమును ఎరిగియుండి, అతడు ఇట్లన్నాడు, "అట్లైతే ఆమె విషయమును వివరించండి! అది దానికి సరిపోయినది. వివరించండి; ఆమెకు క్యాన్సర్ ఉన్నదని మీకు తెలుసు కదా. ఆమె ఇక్కడే లూయీవిల్‌లో ఉన్నది మరియు ఆ వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేసి, మరియు కేవలం, 'ఆమెకు, తిరిగి కుట్లు వేసేయండి. ఏమియు చేయలేమని అన్నారు.' అయితే ఇప్పుడు ఆమె పరిపూర్ణముగా సహజ స్థితిలో, ఆరోగ్యముగా ఉన్నది." ఇట్లన్నాడు, "దానిని వివరించండి." అది దానిని స్థిరపరచినది. చూశారా?

14 మీకు తెలుసా, బైబిలు గ్రంథములో, ఇట్లు చెప్పబడినది, "మరియు ఎవనికైతే అద్భుతము చేయబడినదో, ఆ వ్యక్తి సరిగ్గా వారి మధ్యనే నిలబడియున్నందున,

వారు తప్పుగా ఏదియు మాట్లాడలేకపోయిరి." అక్కడే మనము...అది సాతానుడికి సిగ్గు కలుగజేస్తుంది, కాదంటారా? ఎవరికైతే అద్భుతము చేయబడినదో, ఆ వ్యక్తి అక్కడ వారి మధ్యనే నిలబడియున్నాడు.

15 దేవుడు మృతులను లేపుతాడా? ఇక్కడే, మృతులలోనుండి లేపబడిన ఒక వ్యక్తి, సరిగ్గా ఇక్కడే కూర్చొనియున్నాడు. దేవుడు రోగులను స్వస్థరుస్తాడా? ఓ మై, అంతటా చేతులు ఎత్తబడినవి. దేవుడు రోగులను స్వస్థపరుస్తాడు. మరియు ఆయన ఆ గొప్ప——గొప్ప **ఉన్నవాడు** అయ్యున్నాడని మనకు తెలుసు, "నేను గతంలో ఉన్న" లేదా "భవిష్యత్తులో ఉండబోవు" గొప్పవాడు కాదు; నేను **ఉన్నవాడను**. అది నిజము. నేను ఉన్నవాడను, అనగా "నిత్యమూ, ప్రతి స్థలములో, అన్నివేళలా ఉన్నవాడు"; నిన్నా, నేడు మరియు నిరంతరము ఏకరీతిగా ఉన్నవాడు.

16 ఇప్పుడు, త్వరపడుటకు, మనము ఇప్పుడు ధన్యకరమైన బైబిలు గ్రంథములో చూద్దాము. నేను దానిని——దానిని చదివినప్పుడల్లా "నన్ను ఆలోచనలో పడవేసినట్టి" ఒక——ఒక భాగమును నేను చదువగోరుచున్నాను. మరియు ఈ రాత్రి ప్రార్థనా వరుసను కలిగియుండాలని, మరియు ప్రార్థించబడాలని కోరుచున్న ప్రతియొక్కరి కొరకు ప్రార్థన చేయాలని నేను ఆశిస్తున్నాను.

17 మరియు ఇప్పుడు మనము మార్కు, పరిశుద్ధ మార్కునకు త్రిప్పుదాము, పరిశుద్ధ మార్కు 11వ అధ్యాయము. మరియు మనము పరిశుద్ధ మార్కు 11వ అధ్యాయములో ఆ——ఆ 22వ వచనమునుండి చదువబోవుచున్నాము. మరియు మీలో చాలామందికి ఈ లేఖనము తెలుసు, ఇది బాగా తెలిసినదే. ఎప్పుడైతే రస్సెల్ సహోదరుడు...ఆయన నాతో మాట్లాడి, ఆ ఉడుతలను గూర్చి చెప్పినప్పుడు, నేను ఆలోచిస్తున్నటువంటి లేఖనము అదేయైయున్నది. మరియు అవి...నేను సరిగ్గా ఆ లేఖనము గూర్చియే ఆలోచిస్తూ ఉన్నాను. అది ఎల్లప్పుడు ఒక చిక్కుముడిగా ఉండియున్నది. ఆయన ఇట్లన్నాడు, "నీవు పలికినయెడల"; "నేను పలికినయెడల" కాదు. "నీవు పలికినయెడల!"

18 ఇప్పుడు, మనము చదువుదాము.

> *...అందుకు యేసు వారితో ఇట్లనెను, దేవునియందు విశ్వాసముంచుడి.*
>
> *ఎవడైనను ఈ కొండను చూచి, నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక; తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల, వాడు చెప్పినది జరుగునని; మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.*
>
> *అందుచేత ప్రార్థన చేయునప్పుడు, మీరు అడుగుచున్న వాటినెల్లను, పొందియున్నామని నమ్ముడి, అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.*
>
> *మీకు ఒకనిమీద విరోధమేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి: అప్పుడు మీ తండ్రియు...పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును.*

*అయితే మీరు క్షమింపనియెడల, పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించడు.*

19 ఇప్పుడు, అలాగైతే, విశ్వాసము క్షమాపణ మీద ఆధారపడియున్నది. మరియు పిదప, ఈ ఉదయమున మనము చెప్పుకున్న రీతిగా, అపొస్తలుల కాలములు మన మధ్య కదలాడుటను మనము వాస్తవముగా చూడగలిగే స్థితిలోనికి, సంఘమును తీసుకొనివచ్చుటకు ప్రయత్నిస్తున్నాము, మనందరమూ దానికొరకే ఆకలిగొనుచున్నాము. మరది సరిగ్గా ద్వారము నొద్దనే ఉన్నది. మనము దానిని చూస్తున్నాము, అయితే మనము దానిని ఇంకా ఎక్కువగా చూడగోరుచున్నాము. మనము ఇతరులకు ప్రవహింపజేయునట్లు అది—అది మనకు సహాయపడేంతగా, అది ప్రవహించాలని మనము కోరుకొనుచున్నాము.

20 గుర్తుంచుకోండి, యేసు (ఈ ఉదయం పాఠములో మనము చూసినట్లుగా), ఆయన ఎన్నడూ తన శక్తిని తన కొరకు ఉపయోగించుకోలేదు, ఆయన దానిని ఇతరుల కొరకు ఉపయోగించాడు. దానికొరకే అది పంపబడినది. మరియు మీరు కొన్నిసార్లు ఇట్లనుకోవచ్చు, "ఆయన వలె, అంతగా శక్తితో నిండియున్న ఒక మనిషి, ఎన్నడైనా అనారోగ్యంతో ఎందుకు ఉంటాడు?" అవును, అయ్యా. నేను ఎక్కడో, ఒక పుస్తకములో ఈ విధంగా చదివాను, అది ఆ పిల్లవాణ్ణి, నాయీనులోని ఆ విధవరాలి కుమారుడిని ఆయన లేపినప్పుడు (*దావీదు గృహముయొక్క రాకుమారుడు*, అని నేను నమ్ముచున్నాను), ఆయన ఒక బండమీద కూర్చొని తలనొప్పితో మూలిగాడనే విషయము గూర్చియైయున్నది. చూశారా? ఆయన మన బలహీనతలను భరించాడు. *భరించుట* అనగా "వాటిని మోసుకొనిపోవుట." చూడండి, ఆయన భరించాడు. మరియు ఆయన మనవలె...అన్నిటినీ కలిగియున్నాడు. ఆయన వ్యాధిని అనుభవించాడు, ఆయన శోధనలను ఎదుర్కున్నాడు, ఆయన సమస్యలను కలిగియున్నాడు, సరిగ్గా మనలాగే ఆయన కూడా నిరాశ నిస్పృహలను కలిగియున్నాడు, ఎందుకనగా ఆయన ఒక సరియైన మధ్యవర్తిగా ఉండవలసియున్నాడు; కావున ఆయన దానిని ఎరుగియుండుటకు ముందు, ఆయన పాలివాడుగా, ఆ ఫలముయొక్క వ్యవసాయకునిగా ఉండవలసియున్నాడు. బావి యొద్దనున్న ఆ స్త్రీ మరియు అనేక విషయాలలో అట్లున్నది, చూడండి, మనము లేఖనములలో సరిగ్గా చూసినయెడల గ్రహించగలము.

21 ప్రతీ లేఖనమును నేను నమ్ముచున్నానని, మరియు దానిలోని ప్రతీ పొల్లు కూడా సత్యమని నమ్ముచున్నాని నేను చెప్పగోరుచున్నాను. దానిని నమ్మడానికి ఇష్టపడని విమర్శకులు నేడు ఉన్నారు. ఒకసారి ఒక విమర్శకుడు ఇట్లు చెప్పాడు, "ఎక్కడైతే రెండు దారులు కలిసియున్నవో, ఆ గాడిద పిల్ల కట్టియుంచబడిన ఆ చోటికి, యేసు ఆ శిష్యులను పంపినప్పుడు, ఆ గాడిద పిల్ల కట్టబడియున్న ఆ చోట ఆయన దానిని ముందుగానే సిద్ధపరచుకున్నాడు." చూడండి, దేవుడే దానిని ముందుగా సిద్ధపరిచాడని వారికి అర్థమవ్వదు.

22 ఒక రోజు, ఇక్కడున్న సహోదరుడు డాచ్ విషయమై, నేను "వీధిలో మరలా, అతనితో కరచాలనము చేస్తాను" అని దేవుడు నాతో చెప్పాడు. అది చాలా వింతగా ఉండినది, ఆ ఉదయమున నేను ఇక్కడ లేను; అయితే రెండు నిమిషాలు ఆలస్యమైనా, లేదా ఒక నిమిషము ఆలస్యమైనా, వీధిలో నేను అతణ్ణి

కలిసియుండేవాణ్ణి కాదు. అయితే అతడు వీధిలోకి వచ్చుచునప్పుడు, అతనితో కరచాలనం చేయుటకు నేను సరిగ్గా సమయానికి కారులోనుండి బయటకు దిగాను. అతడు నన్ను గుర్తుపట్టలేదు; అతడు తన కళ్ళజోడును పెట్టుకోలేదు, గనుక అతడు నన్ను చూడలేకపోయాడు. అతడు నా స్వరమును వినినప్పుడు మాత్రం, అతడు ఏడ్వడం మొదలుపెట్టాడు. అది ఏమిటి? సాధారణంగా అతడు అలా చేయడు, కానీ అక్కడ ఆక్సిజన్ టెంటు క్రింద ఉన్నప్పుడు అతనికి ఏదైతే చెప్పబడినదో దానికి ఇది జవాబుయైయున్నది గనుక; అతడు అట్లు చేసాడు.

23 నేను ఇట్లు చెప్పాను, "నీవు మరలా సంఘములో కూర్చుంటావు కూడా"; అది అతని హృదయ వాంఛయైయున్నది. మేము చికాగో కూడికను కలిగియుంటున్నప్పుడు, అతడు ఆ కూడికకు రావాలని ఎంతగానో ఆశపడ్డాడు, అతని హృదయము దానికొరకు పరితపించినది. మా తరపున మరియు పిల్లల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ నేను అతనికి ఒక టెలిగ్రామ్ పంపించాను, అతడు త్వరగా కోలుకోవాలని, మేము అతని కొరకు ప్రార్థిస్తున్నామని అతనికి చెప్పాను. మరియు అతడిని దర్శించిన, ఒక ప్రియమైన సహోదరుడు, అతడు—— అతడు రావాలని బాగా కోరుకుంటున్నట్లు చెప్పాడు. అయితే ఈ రాత్రి, అతడు ఇక్కడ, మనతోపాటు కూర్చునియున్నాడు. చూశారా? ఇది ముందుగా ఏర్పాటు చేసుకున్నది కాదు. అదే దేవుడు దీనిని ఏర్పాటు చేసాడు, ఆయన ప్రతి విషయమును సరిగ్గా సమయానికి సంపూర్ణముగా జరిగిస్తాడు.

24 ఒకసారి ఒక విమర్శకుడు ఇట్లన్నాడు "యేసు ఐదు రొట్టెలను తీసుకొని ఐదువేల మందికి పంచడంలో ఆశ్చర్యమేమీ లేదు," ఇట్లన్నాడు, "ఆ దినాలలో రొట్టెలు చాలా పెద్దవిగా ఉండేవి, కావున ఆయన ఒక్క రొట్టెను వెయ్యి మందికి పంచిపెట్టేలాగ విరిచాడు."

25 "మీరు అర్థము చేసుకోవడానికి నేను చెప్పుచున్నాను, ఒక చిన్న అబ్బాయి తన మధ్యాహ్నపు భోజనము కొరకు వాటిని తెచ్చుకున్నాడు!" అయిదు వేలమంది సమృద్ధిగా పోషించబడేటట్లు ఉన్న ఐదు రొట్టెలను, ఒక చిన్న అబ్బాయి తెచ్చుకున్నాడు. అలాగైతే తరువాత నిండిపోయిన పన్నెండు గంపల సంగతి ఏమిటి? చూశారా? ఓ, వారు కేవలం...వారు కేవలం విమర్శకులు, అది కేవలం అది మాత్రమే. అది దేవుని వాక్యమును మార్చదు. అది అదే విధంగా ఉన్నది, చూడండి, అలాగే ముందుకు కొనసాగుతుంది.

26 ఇప్పుడు, ఇప్పుడు మనము విశ్వాసముపై మాట్లాడాలని ఆశిస్తున్నాము, మరియు ఒక విభిన్నరకమైన విశ్వాసము: *పరిపూర్ణ విశ్వాసము*. అది ఒక గొప్ప విషయమైయున్నది. ఇప్పుడు, విశ్వాసము, "వినుట వలన విశ్వాసము కలుగును," అని మనకు బైబిలు గ్రంథములో చెప్పబడినది. ఇప్పుడు, విశ్వాసము లేకుండా మీరు రక్షించబడలేరు. మరియు విశ్వాసమనేది ఒక విషయాన్ని అది అక్కడ ఉన్నదని మీరు నమ్మడమైయున్నది, అది అక్కడ ఉన్నదని విశ్వాసము తప్ప మరేదియూ నిర్ధారించలేని ఒక విషయమును నమ్మడమైయున్నది. ఇప్పుడు మరికొద్ది నిమిషాలలో ఉండబోయే ఈ ప్రార్థనా వరుస కొరకు, మీరు సిద్ధంగా ఉండునట్లు, నేను మీకు విశ్వాసమును తెచ్చుటకు ప్రయత్నిస్తున్నాను.

27 ఇప్పుడు, విశ్వాసము: "దేవునియొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడని తప్పనిసరిగా నమ్మవలెను." మరియు విశ్వాసము లేకుండా——లేకుండా దేవునికి

ఇష్టుడైయుండుట అసాధ్యము, మీరు ఆయనను సంతోషపెట్టలేరు. మరియు మీరు దేవుడిని నమ్ముచున్నారని మీరు చెప్పినయెడల...మీరెన్నడూ ఆయనను చూడలేదు, చూడండి, కావున అటువంటప్పుడు మీరు విశ్వాసము ద్వారా దానిని నమ్మవలసియున్నారు. మరియు మీరు ఆయనను చూడగలిగినయెడల, అప్పుడది ఇక ఎంతమాత్రము విశ్వాసముగా ఉండదు. చూశారా? జ్ఞానేంద్రియాలు నిర్ధారించే ఏదైనా, అది ఇక ఎంతమాత్రము విశ్వాసము కాదు, అది ఒక విజ్ఞానశాస్త్ర ప్రకారమైన వాస్తవము; చూశారా, అది ఇక ఎంతమాత్రము విశ్వాసము కాదు. అయితే మీరు ఆయనను విశ్వాసము ద్వారా అంగీకరించవలసియున్నారు. "మరియు దేవునియొద్దకు వచ్చువాడు తప్పనిసరిగా దేవుడిని నమ్మవలెను; మరియు దేవునియొక్క వాక్యమును వినుటవలన విశ్వాసము కలుగును." చూశారా? మొదట ఇది దేవుని వాక్యమని మీరు తప్పక నమ్మవలసియున్నారు, మరియు వాక్యము ద్వారానే, మీరు దేవునియొద్దకు రావలసియున్నారు. చూశారా? వాక్యము ఏమి చెప్పుచున్నదో, కేవలం దానినే తీసుకోండి, మరియు "అదియే సరియైనది!" దానికి విరుద్ధంగా ఉన్న ప్రతీది, సరియైనది కాదు.

28 అబ్రాహాముకు ఆ స్వరము ఏమి చెప్పినదో కేవలం దానినే అతడు నమ్మవలసియుండెను. మరియు అతడు నూరేండ్ల వయస్సుగలవాడై యున్నప్పుడు, ఇరవై-ఐదు సంవత్సరాల క్రితము అతనికి అది ఇవ్వబడినప్పటికంటే, ఇరవై-ఐదు సంవత్సరాల తరువాత, మరి ఎక్కువ బలముగా దానిని అతడు నమ్ముచున్నాడు. చూశారా? అతడు దానిని నమ్మాడు. మరియు "అవిశ్వాసము వలన దేవుని వాగ్దానాన్ని అతడు సందేహించలేదు గానీ, దేవుని స్తుతించుచు, ఆయన చేసిన వాగ్దానమును ఆయన నెరవేర్చగల సమర్థుడని ఎరిగియుండి బలము పొందుకొనెను." మరియు ఆ విధంగానే, ప్రతియొక్కరూ ఆ విధంగానే ఉండవలసియున్నారు. దేవుడు వాగ్దానము చేసాడని నమ్ముచూ, మీరు విఫలము కాని విశ్వాసముతో రావలసియున్నారు. అయితే ఇప్పుడు, ఆ విశ్వాసమును కలిగియుండుటకు, ఆ విశ్వాసమును పొందుకొనుటకు, తగిన స్థితిలో మీరు ఉండవలసియున్నారు; మరి దాని గురించే మనము మాట్లాడుకోబోవుచున్నాము, చూడండి.

29 హెబ్రీలో, హెబ్రీ పత్రిక, 11వ అధ్యాయములో, మనకు ఇట్లు చెప్పబడినది.

*...విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటియొక్క నిజ స్వరూపము,...*

30 ఇప్పుడు, ఇక్కడే అనేకమంది ప్రజలు, వారి స్వస్థతను పొందుకోవడంలో, లేదా వారు అడిగినదానిని పొందుకోవడంలో విఫలమౌతుంటారు, ఎందుకనగా విశ్వాసము కాని ఒక విషయమును అది విశ్వాసమని వారు అనుకుంటారు. చూశారా? వారు దానిని నమ్మరు. అది—అది...అది—అది ఊహ కాదు. అది ఒక వాస్తవమైన పదార్థమైయున్నది.

31 ఇప్పుడు, జాగ్రత్తగా వినండి! చూడండి, అది మీరు ఊహించుకునే విషయం కాదు. మీ శరీరములోని ఏ ఇంద్రియమైనా వేరే దేనినైనా ఎలా నిర్ధారిస్తుందో, అది కూడా మీకు అంతే వాస్తవముగా ఉంటుంది. "ఇది ఒక కాగితపు ముక్క," అని నా కన్నులు చెప్తున్నంత వాస్తవముగా అది ఉంటుంది. "అది ఒక కాంతి దీపము," అని చెప్పేంత వాస్తవంగా అది ఉంటుంది. "నా కోటును నేను అనుభూతి చెందుతున్నాను," అని చెప్పేంత వాస్తవంగా అది ఉంటుంది. అక్కడ ఆ—

ఆ బిడ్డ మాట్లాడుటను, లేదా గోల చేయుటను నేను వింటున్నంత వాస్తవంగా అది ఉన్నది. చూడండి, సంగీతము వాయించబడుచున్నంత వాస్తవంగా, అది ఉన్నది. నా నోటిలో నేను దేనినైనా రుచి చూసేంత వాస్తవంగా అది ఉన్నది. అది అంత వాస్తవంగా ఉంటుంది, అయితే ఒకటే ఏమిటంటే నీవు దానిని వేరొకరికి చూపించలేవు. కేవలం నీ వరకే దానిని కలిగియుంటావు. ఆమేన్! అది నీది. విశ్వాసము అటువంటి పదార్థమైయున్నది; చూడండి, అది కేవలం ఒక కల్పిత కథ కాదు. అనేకమంది ప్రజలు, వచ్చి- - -

32 ఇప్పుడు, ఇవి నిజమైన లోతైన పాఠములు, మరియు దానిని పైపైన చెప్పుకుంటూ వెళ్తాను, పిదప మీరు దాని లోతులోకి వెళ్ళండి. చూశారా?

33 గమనించండి, మీరు దానిని నిజంగా కలిగియుంటే; అది మీరు పొందుకున్న ఒక విషయమైయున్నది, ఒక ఊహ కాదు. ఏ ఇతర వస్తువైనా మీకు ఎంత వాస్తవంగా ఉంటుందో అది కూడా మీకు అంతే వాస్తవంగా ఉంటుంది. మీరు మీ——మీ కారులో వెళ్తున్నారు అని——అని మీకు తెలిసినంత వాస్తవంగా అది ఉన్నది. మీరు మీ సంఘములో కూర్చొనియున్నారని మీకు తెలిసినంత వాస్తవంగా అది ఉన్నది. మీరు నా స్వరమును వినుచున్నంత వాస్తవంగా అది ఉన్నది. అది ఒక పదార్థమైయున్నది, ఒక ఊహ కాదు, ఒక భావోద్వేగము కాదు; కానీ మీరు కలిగియుండే ఒక విషయమైయున్నది, మరియు దేవునియొక్క వాక్యమును వినుటవలన, మరియు దానిని మాత్రమే వినుటవలన అది మీయొద్దకు వస్తుంది. "వినుటవలన విశ్వాసము కలుగును, మరది దేవునియొక్క మాటను వినుటవలనైయున్నది." అప్పుడు, ఎవరో ఒక వ్యక్తిలో కాదు గాని, అది మీ విశ్వాసము ఎక్కడ ఉన్నదో తిరిగి అక్కడికి దానిని చేరుస్తుంది. అది ఒక వ్యక్తిలో లేదు. అది ఒక సంస్థలో లేదు. అది ఒక ప్రజల గుంపులో లేదు. అది దేవునిలో ఉన్నది, ఎందుకనగా దేవుడు వాక్యమైయున్నాడు. చూశారా? మీ విశ్వాసము దేవునియందు ఉన్నది.

దేవుని వాక్యమును వినుటవలన విశ్వాసము కలుగుతుంది.

34 అప్పుడు దేవుడు, తన వాక్యము ద్వారా,- - -ఎవరో చేసినదానిని బట్టి, ఎవరో చెప్పినదానిని బట్టి కాదు గాని, దేవుని వాక్యము ఏమి చెప్పినదో దానిని బట్టియైయున్నది. ఆయన ఇట్లన్నాడు, "ప్రతీ మనుష్యుని మాట అబద్ధమే గాని, నా మాట సత్యము."

35 ఇప్పుడు, దేవునియొక్క ఒక పని ద్వారా లేదా ఒక క్రియ ద్వారా, లేదా దేవునియొక్క ఒక వాగ్దానము ద్వారా ఎవరో ఏదో ఒకదానిని చేయడం మీరు చూస్తారు; మరియు వారిలో అనేకమంది ఇట్లంటారు, "నేను కూడా, దానిని చేయగలను." అది ఒక ఊహ మాత్రమే. మరియు వారు దానిని చేసినప్పుడు, వారు ఎక్కడో ఒక చోట కూలిపోవుటను మీరు కనుగొంటారు. అది ఒక పదార్థముగా ఉండవలసియున్నది. ఇప్పుడు, అది దాదాపు ఒక విశ్వాసము వంటిదే. అది మిమ్మల్ని ఒక విశ్వాసమునొద్దకు తీసుకొనివచ్చే విషయమైయున్నది. అది సాధ్యమవ్వగలదు అన్నట్లు ఉంటుంది, ఎలాగంటే మీరు నన్ను ఒక సింధూర వృక్షమును అడిగితే, నేను ఒక సింధూర కాయను ఇచ్చాను అనుకోండి. దాదాపు మీరు ఒక సింధూర వృక్షాన్ని కలిగియున్నట్లే, అయితే అది ఇంకనూ దానినది ఉత్పత్తి చేసుకోలేదు; కానీ అది నిజంగా దానినది

బయటకు మొలిపించుకున్నప్పుడు, అది ఒక సింధూర వృక్షముగా ఉంటుంది. మరియు దేవుడు దీనిని చేస్తాడని మీరు ఊహించుకున్నప్పుడు,...కానీ అది మీకు బయలుపరచబడినప్పుడు, అప్పుడు అది ఒక విశ్వాసమైయున్నది, విఫలము కాలేని ఒక పరిపూర్ణ విశ్వాసమైయున్నది.

36 ఆ కారణంచేతనే ఆ దర్శనములు నాకెంతో—ఎంతో మహోత్తరముగా ఉంటాయి, ఎందుకనగా ప్రతీసారి అవి "సరియైనవి" అని నిరూపించబడ్డాయి. చూశారా? మరియు ఆయన దానిని వాగ్దానము చేసాడని నేను ఎరిగియున్నాను. మరియు ఆయన దానిని తన వాక్యములో వాగ్దానము చేసాడు, మరియు ఇదిగో ఆయన వచ్చి మరియు ఈ దినమునకై దానిని వాగ్దానము చేసాడు. అందును బట్టియే, ఆయన అట్లు చెప్పినప్పుడు, మీరెక్కడ నిలబడియున్నారో మీకు తెలుసు. చూడండి, అది నాకు ఒక విశ్వాసాన్ని ఇస్తుంది, ఎందుకనగా ఆయన తన వ్రాయబడిన వాక్యమునకు విరుద్ధముగా ఎన్నడూ ఏదియు చేయడు. చూశారా? మరియు ఒకవేళ అది వాక్యమునకు విరుద్ధంగా ఉన్నయెడల, నేను దానిలో విశ్వాసమును కలిగియుండలేను. దానిని తిరిగి మరలా నేరుగా వాక్యమునొద్దకు తీసుకువస్తుంది, చూడండి, దేవుని వాక్యమును వినుటవలన కలిగే విశ్వాసము. మీరు తప్పక వాక్యమును వినవలసియున్నది! దేవుని వాక్యము ఆ అన్నిటికీ-చాలిన వాక్యమైయున్నది. మీకు అవసరమైనదంతయూ, ఈ వాక్యమేయైయున్నది.

37 ఇప్పుడు, విశ్వాసము పదార్థమైయ్యుండగా, మరియు అక్కడ (హెబ్రీలో) విశ్వాసమంటే ఏమిటో, మరియు విశ్వాసమును కలిగియున్నవారు ఏమి చేసారో మనము కనుగొంటాము. చూడండి, అనేక సమయాలలో ప్రజలు ఈరోజు విశ్వాసమును కలిగియుండి, మరియు రేపు దానిని వారు కలిగియుండరు; ఆ మరునాడు అక్కడ *ఏదో, మరింకేదో* ఉంటుంది. అయితే దేవుడు ఒక్కసారి దానిని లంగరు వేసినప్పుడు, మరి మీరు దానిని చూసినప్పుడు, దానినుండి మిమ్మల్ని దూరంగా కదిలించేది ఏదియూ ఉండదు. మీరు కేవలం జొరబడుచున్నారు, అందుకుంటున్నారు, ఊహించుచున్నారు. మరియు *ఊహించుట* అనగా, "అధికారము లేకుండా ఏదో సాహసం చేయడం"; మీరు కేవలం *దీనిని* ప్రయత్నిస్తున్నారు, మరియు మీరు *దీనిని* ప్రయత్నిస్తున్నారు, మరియు ఇటు వైపు వెళ్ళుచున్నారు, మరియ ఇక్కడకు పరుగెత్తుచున్నారు, మరియు అక్కడికి పరుగెత్తుచున్నారు. మీరు ఇంకను విశ్వాసమును పొందుకోలేదు! కానీ... మనము దానిని "విశ్వాసము" అని అంటాము.

38 నేను—నేను—నేను...నన్ను మన్నించండి. నేను మిమ్మల్ని... సహోదరుడా, నీకు ధన్యవాదములు.

39 ఇప్పుడు మీరు దీనిని పొందుకోవాలని నేను—నేను కోరుచున్నాను. మనము...సంఘము దానికదే దేవునియొక్క శక్తిలో ఎదగవలసియున్నది. ఎలా? ఇప్పుడు, మనము అంతమునకు చాలా సమీపమున ఉన్నాము; మరియు మనము సంఘమునకు కొంచెం లోతైన విషయాలను బోధించి, మరియు ఈ వేషధారి-తనమును బయటకు తుడిచివేసి, చూడండి, మరియు ఒక వాస్తవమైనదానిలోనికి వెళ్ళగలిగే స్థితిలో అది ఉన్నదని నేను నమ్ముచున్నాను. చూశారా? అది మీకు తెలిసిన ఒక విషయమైయ్యుండవలసి యున్నది!

మరియు మీరు ఇట్లు చెప్పారనుకోండి “సహోదరుడా బ్రెన్‌హామ్, అది వెలుగు కాదు.”

“అయిననూ అది వెలుగేనని నాకు తెలుసు.”

“అది వెలుగని నీకెలా తెలుసు?”

“నేను దాని వైపు చూస్తున్నాను.”

“సరి, నీవు చెప్పేది తప్పుకాదని నీకెలా తెలుసు?”

“అది వెలుగని నా దృష్టి నాకు ఎల్లప్పుడూ నిర్ధారించినది.” చూశారా?

40 మరియు ఆ కారణము చేతనే ఆ దర్శనములను నేను నమ్ముతాను, ఎందుకంటే అవి ఎల్లప్పుడూ నాకు సత్యమును నిర్ధారించినవి, 'ఏలయనగా అవి వాక్యము నుండి వస్తాయి. చూశారా? పిదప ఆయన దానిని చెప్పినట్లైతే, అది దానిని స్థిరపరుస్తుంది. ఇప్పుడు, అది ఆ విధంగా నిర్ధారించబడినప్పుడు, ఇక ఊహించే కార్యక్రమము ఎంతమాత్రము లేదు, అది జరుగబోవుచున్నది. అప్పుడు, “**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**” అని మీరు దానిని వింటారు, చూశారా, ఎందుకనగా అది——అది మానవ ఆలోచనకు అతీతమైనది. అది పైన దేవునియొక్క ఆలోచనా పరిధిలో ఉన్నది. అయితే మీరు, ఒక ద్రాక్షావల్లి- - -ద్రాక్షావల్లిలోని ఫలమును ఫలించుచున్న ఒక తీగె వలె ఇక్కడ నిలబడియున్నారు. చూశారా? దేవుడు మనిషిని, మరియు మనిషిని మాత్రమే ఉపయోగించుకుంటాడు. దేవుడు యాంత్రికపరికరాలను ఉపయోగించుకోడు. దేవుడు ప్రజల గుంపులను ఉపయోగించుకొనడు. దేవుడు మతసంస్థలను ఉపయోగించుకోడు. దేవుడు ఎల్లప్పుడూ, వ్యక్తులను మాత్రమే ఉపయోగించుకుంటాడు!

41 ఇప్పుడు, విశ్వాసము పదార్థమైయున్నది, మరియు దానిద్వారా, ఆ సంగతులన్నియు చేయబడినవని మనకు అర్థమౌతుంది. ప్రత్యేకించి పరిపూర్ణ విశ్వాసము, అది ఒక——అది ఒక ఊహ కాదు; అది ఒక పదార్థమైయున్నది. ఈ రాత్రి నేను దాని గురించే మాట్లాడుచున్నాను, పరిపూర్ణ విశ్వాసమును పొందుకోవడం గురించియైయున్నది. అది ఒక ఊహ కాదు.

42 ఇప్పుడు, ఇతరులు, ప్రజలను వచ్చి ఇట్లు చెప్పనిస్తారు, “ఓ, నేను మొత్తము విశ్వాసాన్ని కలిగియున్నాను; ఓ, నిశ్చయంగా నేను కలిగియున్నాను.” మంచిది, అలాగైతే, నీవు ఇక్కడ దేనికొరకు నిలబడ్డావు? చూశారా? చూశారా? చూడండి, నీవు దేని గురించి మాట్లాడుచున్నావో, దానిని నీవు కలిగిలేవని నీ——నీ స్వంత క్రియలే నిరూపిస్తున్నాయి. చూశారా? నీవు విశ్వాసమును కలిగియుంటే, మరప్పుడు నీవు ప్రార్థనా వరుసలో ఎందుకు నిలబడ్డావు? చూశారా? నీవు ఈ కార్యములను దేనికొరకు చేస్తున్నావు?

43 చూడండి, మీరు పరిపూర్ణమైన విశ్వాసమును కలిగియున్నయెడల, మీరు నేరుగా దేవుని వైపు చూసి మరియు దానిని నమ్మి, మరియు వెళ్ళిపోతారు. మీరు——మీరు ఒక ప్రార్థనా వరుసలోనికి రావలసిన అవసరమే ఉండదు. మీకు ఈ కార్యములు అవసరముండవు, ఎందుకనగా మీ విశ్వాసము దానిని అట్లు జరిగించినది. చూశారా? “నేను ఒక చొక్కాను ధరించుకోవలసియున్నది,” అని

చెప్పడం వలన నాకు ఉపయోగమేమిటి? నేనొక చొక్కాను ధరించుకొనే ఉన్నాను కదా!

44 "నీవు ఒక చొక్కాను ధరించుకొనియున్నావని నీకెలా తెలుసు?"

45 "మంచిది, నేను దానిని చూస్తున్నాను, దానిని అనుభూతి చెందుతున్నాను, మరియు అది అక్కడున్నదని నాకు తెలుసు." సరి, పరిపూర్ణ విశ్వాసము పనిచేస్తున్నప్పుడు, అది సరిగ్గా అంతే వాస్తవంగా ఉంటుంది. మీకు—మీకు ఇక ఎక్కువ ఏమియు అక్కర్లేదు. అది ఇదివరకే జరిగిపోయినది; అది మీకు తెలుసు.

46 "అది నీకు ఎలా తెలుసు?"

47 "విశ్వాసము నాకు దానిని చెప్పుచున్నది!" అంతే. చూశారా? ఇప్పుడు నా భావం ఏమిటో, మీకు అర్థమయ్యిందా? ఆ పరిపూర్ణ విశ్వాసము.

48 ఇప్పుడు, ఇంకో మాటలో చెప్పాలంటే, నేను ప్రయత్నిస్తున్నాను, "మంచిది, నేను వెళ్తాను. 'పెద్దలను పిలిపించి, నూనెతో అభిషేకించి, దానికై ప్రార్థింపవలెను,' అని బైబిలు గ్రంథము చెప్పినది. నాకు తెలుసు, నేను అక్కడికి వెళ్తాను." మరియు మీరు ఇట్లంటారు, "మంచిది, నేను స్వస్థతను పొందుకోబోవుచున్నాను." చూడండి, మిమ్మల్ని మీరు అట్లు చేసుకొనుచున్నారు; ఇప్పుడు మీరు గమనించుకోకపోతే, కేవలం—కేవలం మిమ్మల్ని మీరు ఉద్రేకపరచుకోబోవుచున్నారు. పిదప అతడు దానిగుండా వెళ్ళినప్పుడు, అతడు ఇట్లంటాడు, "ఓ, నేను—నేను ఇంకను చూడటంలేదు." చూడండి, విషయం అదే, నీవు విశ్వాసమును కలిగిలేవు!

49 నీయొక్క అసలైన విశ్వాసము సరిగ్గా అక్కడే దానిని చేస్తుంది. నీ—నీయొక్క అసలైన విశ్వాసము దానిని నీకు వాస్తవముగా చేస్తుంది ఎంతగా అంటే... రక్తస్రావము గల ఆ చిన్న స్త్రీని చూడండి, ఆమె ఇట్లన్నది, "నేను కేవలం ఆయన వస్త్రపు అంచును ముట్టుకోగలిగితే చాలు, నేను స్వస్థపరచబడతాను." మరియు ఆమె దానిని చేసిన వెంటనే, "తనయొక్క రక్తస్రావము ఆగిపోవుటను ఆమె అనుభూతి చెందినది," అని ఆమె చెప్పినది. ఆమె దానిని వాస్తవముగా నమ్మినది.

50 మరియు ఆమె దానిని తాకినప్పుడు...అది ఆగిపోయింది—అది ఆగిపోయిందనుటకు రుజువేదనగా, యేసు తిరిగి మరియు ఇట్లన్నాడు, "నన్ను ఎవరు ముట్టుకున్నారు?" ఆ పరిపూర్ణ విశ్వాసమే! మరియు అదే పరిపూర్ణ విశ్వాసము, సరిగ్గా అప్పుడు చేసినట్లే ఈ రాత్రి అది యేసు క్రీస్తును తాకుతుంది. ఆ సమయమునకైన పరిపూర్ణ విశ్వాసముతో ఆ స్త్రీ వచ్చినది.

51 ఇప్పుడు, ఇప్పుడు మొదట్లో శిష్యులు ఈ పరిపూర్ణ విశ్వాసమును కలిగిలేరని మనము చూస్తాము. వారు దానిని కలిగిలేరు, ఎందుకనగా వారు క్రీస్తును కలిగియుండి, ఆయనతో నడుస్తున్నారు; కానీ అటుతరువాత, క్రీస్తు వారిలో ఉన్నాడు. మరియు కావున, మీరు చూడండి, పరిశుద్ధాత్మ లేకుండా ఈ పరిపూర్ణ విశ్వాసమును కలిగియుండటం కష్టము; అదే దానిని తీసుకురావలసియున్నది, అదే తీసుకొనివస్తుంది. ఇప్పుడు, మీరు ఇలా అనవచ్చు, "శిష్యులు పరిపూర్ణ విశ్వాసమును కలిగిలేరా?" కలిగిలేరు; ఎందుకనగా మూర్ఛ రోగముగల ఒక బాలుడు అక్కడ ఉన్నాడు, అతనిలో నుండి ఈ దయ్యాన్ని వెళ్ళగొట్టుటకు వారు ప్రయత్నించారు గానీ, వారు దానిని చేయలేకపోయారు.

52 మరియు ఆ తండ్రి యేసు రావడాన్ని చూసి, మరియు అతడు ఇట్లన్నాడు, “మేము నా కుమారుడిని నీ శిష్యుల యొద్దకు——యొద్దకు తీసుకొనివచ్చాము, మరియు వారు అతణ్ణి బాగు చేయలేకపోయారు.” చూశారా?

53 మరియు ఆ తరువాత, శిష్యులు యేసుని అడుగుచూ, ఇట్లన్నారు, “మేము ఎందుకని అతడిని స్వస్థపరచలేకపోయాము?”

54 అప్పుడు యేసు, “విశ్వాసముయొక్క కొరతను బట్టియే, మీ అవిశ్వాసమును బట్టియే,” అని చెప్పాడు. అది నిజము, “మీ అవిశ్వాసమును బట్టియే...”

55 ఇప్పుడు గుర్తుంచుకోండి, వారు అధికారమును కలిగియున్నారు. దానికి కొద్ది రోజుల క్రితమే, రోగులను స్వస్థపరచుటకు, మృతులను లేపుటకు, మరియు దయ్యములను వెళ్ళగొట్టుటకు, యేసు వారికి అధికారమిచ్చాడు. వారు అధికారమును కలిగియున్నారు, కానీ ఆ అధికారమును ఉపయోగించుటకు విశ్వాసమును కలిగిలేరు. ఇప్పుడు, బ్రెన్హామ్ ఆలయము అక్కడే ఉన్నది! ఈనాడు సంఘము, వధువు ఆ స్థితిలోనే ఉన్నది! పరిశుద్ధాత్మ అధికారముతో ఇక్కడ ఉన్నాడు, కానీ మీరు, దానిని కదిలించుటకు ఆ విశ్వాసమును కలిగిలేరు. నా భావమును మీరు గ్రహిస్తున్నారా? దానిని కదిలించుటకు విశ్వాసము కావలసియున్నది.

56 ఇక్కడ: నేను పౌడర్ మందును నింపినట్టి ఒక తుపాకి గొట్టమును కలిగియున్నాను. ప్రాక్షేపిక శాస్త్రం ప్రకారంగా అది ఏమి చేస్తుందో నాకు తెలుసు, వాక్యము అట్లేయున్నది, అయితే నేను తుపాకీని పేల్చవలసియున్నది. ఆ నిప్పు మందును తాకవలసియున్నది. మందు శక్తిని కలిగియున్నది, కానీ దానిని పేల్చుటకు అది ఆ నిప్పును పొందుకోవలసియున్నది. మరి అదే విషయము, గొట్టములో మందు ఉన్నది, కానీ దానిని రగిలించి మరియు బయటకు నెట్టుటకు విశ్వాసము అవసరమైయున్నది. దానికి అవసరమయ్యేది అదియే, చూడండి, ఆయన మన మీదికి వచ్చియున్నాడు గనుక మనము ఇప్పుడు కలిగియున్నటువంటి పరిశుద్ధాత్మయొక్క శక్తిని రగిలించుటకు, పరిపూర్ణ విశ్వాసము అవసరమైయున్నది; గొప్ప కార్యములు చూచుటకు, రగిలించుటకు విశ్వాసము అవసరమైయున్నది, అది...విశ్వాసము అనేది, దానిని మీకు ఇచ్చే ఒక విషయమైయున్నది.

57 ఆనందముతో నిండిన హృదయముతో, నీవు రోగుల గదిలోనికి నడిచివెళ్తావు, నీవు ఏమి చెప్పబోవుచున్నావో ఖచ్చితంగా ఎరిగియుంటావు. అక్కడికి నడిచివెళ్ళి మరియు ఏమి జరుగబోవుచున్నదో ఎరిగియుంటావు, ఇదివరకే నీకు ఏదో బయలుపరచబడినది, మరియు నీవు దానిని ఎరిగియున్నావు. మరియు నీవు లోపలికి నడిచివెళ్ళి ఇట్లంటావు, “యేసుక్రీస్తు నామములో, అక్కడ నుండి పైకి లెమ్ము. **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**!” విషయం అదేయైయున్నది; అదియే పరిపూర్ణమైన విశ్వాసము. ఒక కోటి మంది ప్రజలు అక్కడ నిలబడి అది జరగదు అని చెప్తున్నప్పటికీనీ, ఎలాగైనా అది జరుగుతుందని నీకు తెలుసు, ఎందుకనగా నీవు దానిని ఎరిగియున్నావు. అది జరుగబోవుచున్నది. ఎవరు ఏమి చెప్పినాగాని అనవసరం, నీమట్టుకు నీవు విశ్వాసము కలిగియున్నావు.

58 యెహోషువా, ఇశ్రాయేలు పెద్దలను ఒక దగ్గరకు పిలిపించి మరియు, “అహ్, సహోదరులారా, మనము ప్రభువుయొక్క సేవకులమైయున్నాము, మీరు...ఒకవేళ——ఒకవేళ అది సరియైనయెడల ఆయన మనకు మరి ఎక్కువ సూర్యుని వెలుగును ఇచ్చి, చూడండి, మరియు సూర్యుడిని కొంతసేపు అలాగే ఉంచగలడేమోనని ప్రభువును అడగాలాని నేను కోరుచున్నాను” అని చెప్పడాన్ని మీరు ఊహించగలరా?

59 లేదండీ; అతనికి అది అవసరమైయున్నది (మరియు ప్రార్థన లేకుండా, మరేదియూ లేకుండానే), అది అతనికి అవసరమైనది, మరియు అతడు కేవలం సూర్యునికి ఆజ్ఞాపించాడు! అతడు ఇట్లన్నాడు, “అక్కడ నిలువుము! నాకు అవసరమున్నది, మరియు నేను ప్రభువుయొక్క సేవలో ఉన్నాను, మరియు ఈ పని చేయుటకు ఆయన నన్ను ఇక్కడకు పంపించాడు, మరియు ఎలా చేయవలెనని నాకు తెలిసినంత ఉత్తమమైనదానిని నేను చేయుచున్నాను, మరియు శత్రువులు చెల్లాచెదురై దాగుకొనియున్నారు, మరియు వారు ఇక్కడ ఉన్నారు; ఒకవేళ సూర్యుడు అస్తమించుటకు నేను అనుమతిస్తే, వారంతా ఏకమై నాకు మరి ఎక్కువ శ్రమను కలుగజేస్తారు. కావున, అక్కడే నిలిచియుండుము! మరియు, చంద్రుడా, నీవు అక్కడే నిలిచియుండుము!” ఆమేన్; అది ఇరువది-నాలుగు గంటలు అక్కడే నిలిచియున్నది.

60 ఇప్పుడు, ప్రపంచము తిరుగుతూ ఉండి మరియు అతడు దానిని ఆపివేసినయెడల, మరియు సూర్యుడు ఒక స్థలములో నిలిచియుండి మరియు అది కదలకుండినయెడల, మరప్పుడు ఏమి జరిగినది? ఇప్పుడు, మీరు దీనిని చెప్పినయెడల, మిమ్మల్ని మీరే ఒక అవిశ్వాసిగా చేసుకున్నట్లు అవుతుంది; మరియు పిదప మీరు చెప్పకపోతే, అప్పుడు మీరు నిశ్చయంగా విజ్ఞానశాస్త్రం విషయంలో బుద్ధిహీనులగుచున్నట్లే, ఎందుకనగా ఒకవేళ ప్రపంచము ఆగిపోతే, అది పడిపోతుంది అని వారు చెప్పారు. కావున ఇప్పుడు ఏమిటి? మరియు దేవునియొక్క వాక్యము సరియైనది కాదని నీవు చెప్పినయెడల, అప్పుడు నీవొక అవిశ్వాసివి. చూశారా? అయితే అది జరిగినది, అదియే ప్రధానమైన విషయము. దానియొక్క యాంత్రిక విషయాలు నాకు తెలియదు, అయితే అది జరిగినది!

61 పరిశుద్ధాత్మయొక్క యాంత్రిక విషయాలు నాకు తెలియదు, కానీ అది నా మీద కుమ్మరించబడినదని నాకు తెలుసు. దానియొక్క యాంత్రిక విషయాలను నేను——నేను చెప్పలేను, కానీ దానియొక్క ఆశీర్వాదాలను నేను ఎరిగియున్నాను. నేను——నేను తెలుసుకోవాలని కోరుకునేది అదియే——అది మాత్రమే, అదేమనగా పరిశుద్ధాత్మయొక్క దీవెనల గూర్చియే. మరియు యాంత్రిక విషయాలు, ఆయన వాటిని జరిగిస్తాడు. అది ఆయనయొక్క రహస్యమైయున్నది.

62 ఈ బాలుడిని స్వస్థపరచలేకపోయారు, ఎందుకనగా...శిష్యులు అధికారమును కలిగియున్నారు; అన్ని రకములైన వ్యాధులను స్వస్థపరచుటకు, దయ్యములను వెళ్ళగొట్టుటకు, కుష్ఠురోగులను బాగుచేయుటకు, మృతులను లేపుటకు యేసు వారికి అధికారమును ఇచ్చాడు. ఆయన వారికి అధికారమునిచ్చాడు, కానీ వారు కలిగియున్న ఆ అధికారమును ఉపయోగించుటకు వారికి విశ్వాసము లేకపోయెను. మరియు అప్పుడు వారు

యేసును ప్రశ్నించి ఇట్లు అడిగారు, “సరి, ఇప్పుడు, మేమెందుకని దానిని చేయలేకపోయాము?”

63 ఇప్పుడు, గుర్తుంచుకోండి, వారు వాక్యమును కలిగియున్నారు; మరియు అప్పుడు ఆ వాక్యము శరీరముగా ఉన్నది. మరియు ఆ వాక్యము వారికి ఇట్లు చెప్పెను, “నేను మీకు అధికారమును ఇచ్చుచున్నాను.” ఆమేన్! “నేను మీకు అధికారమును ఇచ్చుచున్నాను.” మరియు వారు అధికారమును కలిగియున్నారు, కానీ వారిలో ఉన్న వాక్యమును ఉపయోగించుటకు వారు విశ్వాసమును కలిగిలేరు. నా భావమును మీరు గ్రహించారా? అయితే, యేసు దానిని కలిగియున్నాడు, ఆయన వాక్యమైయున్నాడు, మరియు ఆయన పలికినది జరుగుతుంది అనే విశ్వాసమును ఆయన కలిగియున్నాడు. ఆయన ఇట్లన్నాడు, “ఓ, అతడిని ఇక్కడికి తీసుకొనిరండి. నేనెంతకాలము మిమ్మల్ని సహించుదును?”

64 ఆయన తన అధికారముతోపాటు, విశ్వాసమును కలిగియున్నాడు. ఆయన ఎలా కలిగియున్నాడు? ఆయన ఇట్లు చెప్పాడు, “నాయంతట నేను ఏమియూ చేయలేను.” ఎందుకని? తాను ఏమైయున్నాడో దానిమీద ఆయన ఆధారపడ్డాడు; తాను వాక్యమైయున్నాడని ఎరిగియుండుటపై ఆయన ఆధారపడ్డాడు. మరియు తనను వాక్యముగా చేసిన దేవునియందు, ఆయన విశ్వాసమును కలిగియున్నాడు. ఆయన (వాక్యమైయున్న) దేవుడైయున్నాడు, మరియు అవి ఆయనలో ఉన్నవి, మరియు అదే ఆయనకు విశ్వాసమును ఇచ్చినది, ఎందుకనగా ఆయన తన స్థానమును గ్రహించాడు. తాను ఏమైయున్నాడో ఆయన ఎరిగియున్నాడు, ఎందుకనగా ఆయన ఇది అయ్యున్నాడని లేఖనము చెప్పినది. మరియు ఆయన ఏమైయుంటాడని లేఖనము చెప్పినదో, ఆయన సరిగ్గా అదే అయ్యున్నాడని నిరూపించుటకు, ఇక్కడ ప్రతీ లేఖనము జతచేయబడినది, మరియు తాను ఏమైయున్నాడో ఆయన ఎరిగియున్నాడు.

65 కాబట్టి, దేవుడు తనను ఏమైయుండునట్లు చేసాడో దానిమీద ఆయన ఆధారపడ్డాడు. మరియు ఆయన దానిని చేసినట్లైతే, మరి అటువంటప్పుడు విశ్వాసులుగా దేవుడు మనలను ఏమైయుండునట్లు చేసాడో దానిమీద మనము ఆధారపడలేమా? “నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును!” తానేమైయున్నాడో దానియందు ఆయన విశ్వాసమును కలిగియున్నాడు. మరియు నీవు ఒక విశ్వాసివైనయెడల, నీవేమైయున్నావో దానియందు నీవు విశ్వాసము కలిగియుంటావు; నీవు ఒక విశ్వాసివైయున్నావు! మరియు మీరు దేవునియందు విశ్వాసమును కలిగియున్నట్లైతే, ఇక్కడ బైబిలు గ్రంథము ఇట్లు చెప్పుచున్నది...“మన—మన హృదయములు మనలను ఖండించినయెడల, అప్పుడు మనము విశ్వాసమును కలిగియుండలేము; అయితే మన హృదయములు మనయందు దోషారోపణ చేయనియెడల, అప్పుడు మనము విశ్వాసమును కలిగియుంటాము, దేవునియెడల మనము నమ్మకమును కలిగియుంటాము.” మీరు దానిని చదువగోరినయెడల, యోహాను 3:21 లో ఉంటుంది. ఆ లేఖనాన్ని నేను అక్కడ రాసుకున్నాను.

66 ఇప్పుడు గమనించండి, పరిశుద్ధ యోహాను...నా భావము మొదటి యోహాను 3:21. గమనించండి.

*...మన హృదయములు మనయందు దోషారోపణ చేయనియెడల, దేవునియెదుట ధైర్యముగల వారమగుదుము.*

67 అయితే మీరు తప్పుడు కార్యములను చేస్తున్నంతకాలం, దేవునియెడల మీరు నమ్మకాన్ని కలిగియుండలేరు. కావున, మీరు చూడండి, మీరు...మీరు తప్పేయున్నారని మీకు దానంతటదే తెలిసిపోతుంది. మీరు తప్పేయున్నారని ఎరుగుటవలన, ఒక పాపిగా మిమ్మల్ని మీరే ఆ వెనుకకు పెట్టుకుంటారు. అయితే మీ హృదయము మీయందు దోషారోపణ చేయక, మరియు మీరు ఒక విశ్వాసియని మీరు ఎరిగియుండి, మరియు దేవుడికి మరియు మీకు మధ్య ఏదియూ లేనట్లైతే, అప్పుడు మీకేమి కావలెనో మీరు అడుగవచ్చును మరియు అది మీకు అనుగ్రహించబడుతుందని ఎరిగియుండవచ్చును, ఎందుకనగా సరిగ్గా అది ఆ శిష్యులకు ఇవ్వబడినట్లే మీకును ఇవ్వబడిన వాక్యమైయున్నది.

68 ఇప్పుడు, అట్లైనయెడల మీరు చేయవలసిన ఒకేఒక్క విషయమేదనగా, మీరేమైయున్నారో దానియందు విశ్వాసముంచడమే. వాక్యము మీరేమైయున్నారని చెప్పుచున్నదో దానియందు విశ్వాసముంచడమే! మరియు ఆయన ఏమైయున్నాడనేదానిని చెప్పినట్టి, దేవుని వాక్యమందు యేసు విశ్వాసమును కలిగియున్నాడు, "నన్ను గూర్చి వ్రాయబడినది." కీర్తనలలో, దావీదు; మరియు ప్రవక్తలు, మరియు వారందరు ఆయన గురించి మాట్లాడలేదా? "పరలోకమునుండి దేవునియొద్ద నుండి దిగివచ్చిన జీవాహారమును నేనే." ఆమేన్! "ఏదెను తోటలోని ఆ జీవవృక్షమును నేనే. ఈ విషయములన్నియు నేనే, **ఉన్నవాడను అనువాడను నేనే**." మరియు అభిషేకించబడిన మెస్సీయా ఆయనేనని, దేవుని ఆత్మ తనపై ఉన్నదని, ఆ పరిపూర్ణ విశ్వాసముతో ఆయన ఎరిగియున్నాడు. ఆయన ఇట్లన్నాడు, "ఇప్పుడు, నేను, నా అంతట నేను, ఏమియూ చేయడంలేదు; అయితే అది దేవునిలో నాకున్న విశ్వాసమే." మరియు దేవుడు ఆయనలో ఉన్నాడు, వాక్యము శరీరధారి అయినది. మరియు దేవుని వాక్యము మీలోనికి వచ్చినప్పుడు, అది శరీరధారియౌతుంది, ఏలయనగా మీరొక విశ్వాసియైయున్నారు. చూశారా? మరియు ఒక విశ్వాసి అనగా, "మీలో కదలాడుచుండే దేవునియొక్క విశ్వాసమే."

69 మీరు దానిని ఇష్టపడుచున్నారా? నేను——నేను——నేను ఎప్పుడైతే మీరు...ఎక్కడ...ఎలా...విశ్వాసము అసలు నిజంగా ఏమైయున్నది అనేదాని గూర్చిన బోధన నాకు చాలా ఇష్టం.

70 తాను ఎవరన్నది ఆయన ఎరిగియుండి, ఒక్క సందేహపు ఛాయయైనా లేకుండా, తాను దేవుని కుమారుడని ఆయన ఎరిగియున్నాడు. ఆయన దానిని ఎరిగియున్నాడు, ఏలయనగా వాక్యము గుర్తింపజేసినది. ఆయన ఎవరైయున్నాడు అనేదానిని దేవునియొక్క వాక్యము గుర్తింపజేసినది. ఆయన ఇట్లు చెప్పాడు, "నేను నా తండ్రి క్రియలను చేయనియెడల, అప్పుడు నన్ను నమ్మకండి; అయితే ఒకవేళ——ఒకవేళ నేను ఆ క్రియలను చేయనియెడల, నన్ను నమ్మకండి. కానీ నేను వాటిని చేసినయెడల, అప్పుడు ఆ క్రియలను నమ్మండి, ఏలయనగా అవి వాగ్దానము చేయబడిన వాక్యపు నెరవేర్పులైయున్నవి." ఓ, మీరు కేవలం ఒక్క నిమిషము, దానికి మేలుకోగలిగితే చాలు! మీరు చూడండి, స్వయంగా వాక్యమే ఆయనను, ఆయన ఎవరు అన్నదానిని

గుర్తింపజేసినది. మరియు ఆయన ఇట్లన్నాడు, "నాయందు పాపమున్నదని ఎవడు ఖండించగలడు?" మరో మాటలో చెప్పాలంటే, "నా జీవితము మరియు నా క్రియలు సరిగ్గా మెస్సీయా ఏమి చేయవలసియున్నదో దానిని నెరవేర్చుటలేదని ఎవడు నాకు చూపించగలడు?" ఎవ్వరును ఏమియు చెప్పలేకపోయారు; ఎందుకనగా ఆయన అదేయైయున్నాడు. పిదప ఆయన ఏది పలికితే, అది జరుగుతుందని నమ్ముటకు, ఆయన విశ్వాసమును కలిగియున్నాడు.

71 పిదప ఆయన తిరిగి ఇట్లు చెప్పాడు, "నేను చేయు క్రియలు, మీరును చేయుదురు. కొంతకాలమైన తరువాత, లోకము నన్నెంతమాత్రమును చూడదు; అయినను మీరు నన్ను చూచెదరు, ఎందుకనగా నేను మీతోను, మీలోను ఉందును. మీరు ఏమి చెప్పుదుమా అని చింతింపకుడి, ఏలయనగా మాట్లాడునది మీరు కాదుగాని, మీలో నివసించే మీ తండ్రియే; మాట్లాడునది ఆయనే. మరియు నేను కాదు గాని, నాలో నివసించు తండ్రియే, ఆయనే ఈ క్రియలను చేయుచున్నాడు." నా భావమును మీరు గ్రహించుచున్నారా?

72 ఇప్పుడు, లేఖనానుసారమైన క్రైస్తవునియొక్క గుర్తింపును గూర్చి, యేసు ఈ మాటలను చెప్పాడు: "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును." ఇప్పుడు, మిమ్మల్ని మీరు ఒక విశ్వాసిగా, అటువంటి ప్రజలుగా పిలుచుకుంటూ, ఆ మాటలను ఎలా తృణీకరించగలరు? మిమ్మల్ని మీరు ఒక విశ్వాసియని పిలుచుకుంటూ, ఈ వాక్యములో దేనినైనా ఎలా తృణీకరిస్తారు? చూశారా? మీరు దానిని చేయలేరు. మీరు ఒక విశ్వాసి కాదు, అందుకే సూచనలు మిమ్మల్ని వెంబడించలేవు, ఎందుకనగా మీరు కేవలం మీరు దేనిని నమ్మాలనుకుంటున్నారో దానినే అంగీకరించి మరియు మిగతాదానిని విడిచిపెడతారు...మీరు—మీరు దానిని నమ్మరు. అయితే మీరు పూర్తిగా అంతటినీ తీసుకొని, మరియు దానిని నమ్మవలసియున్నది. మరియు మీరు నిజంగా నమ్మినప్పుడు (నమ్మినట్లు చేస్తే కాదు గాని, నిజంగా నమ్మినప్పుడు), అప్పుడు నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడిస్తాయి.

73 ఓ, ఆ పాతకాలపు క్రైస్తవులతో, నేటి క్రైస్తవులను మీరు పోల్చగలరా? ఆత్మయొక్క శక్తిలో ఆ శిష్యులు ఎలా నడిచారో కదా, పరిశుద్ధాత్మ ద్వారా కదిలించబడి, దానిని చేసారు. కేవలం ఒక ఖైదీగా ఉన్నారు, నేను ఒక రాత్రి ఆ అంశము మీద ప్రసంగించినట్లు, దేవునియొక్క వాక్యమునకు మరియు దేవునియొక్క చిత్తమునకు ఒక ఖైదీ; దేవుడు అతడిని కదిలించే వరకు అతడు అస్సలు కదలలేడు. అలాంటి ఒక సంఘము లేచుటను చూడటానికి మీరు ఇష్టపడరా? అది లేవబోవుచున్నది; తిరిగి వెనుకకు వెళ్ళుచున్నది. అది—అది తప్పక రావలసియున్నది. అది నిజము. ఇప్పుడు అది...అది దాని దారిలో ఉన్నదని, నేను నమ్ముచున్నాను.

74 ఏలయనగా వాక్యము గుర్తింపజేసినది, ఆయన ఏమైయున్నాడన్నది, ఆయనే గుర్తింపజేసుకున్నాడు; మరియు అదే వాక్యము మనలను గుర్తింపజేస్తుంది. చూశారా? "ఒకడు నన్ను ప్రేమించినయెడల, అతడు నా ఆజ్ఞను గైకొనును. మరియు అతడు నన్ను ప్రేమిస్తున్నానని చెప్పి, మరియు నా ఆజ్ఞలను (అనగా వాటినన్నింటిని) గైకొననియెడల, అతడు ఒక అబద్ధికుడు, మరియు అతనిలో సత్యము ఎంతమాత్రమూ లేదు."

75 మీరు ఇట్లు చెప్తారు, “సరి, నేను అన్నిటినీ నమ్మను...” మంచిది అట్లైనయెడల, అది...నీవు కేవలం ఒక అవిశ్వాసివి, అంతే. పరిశుద్ధ గ్రంథము అలా చెప్పినయెడల, అది దానిని సరైనదిగా చేస్తుంది, అది దానిని నిత్యమూ స్థిరపరుస్తుంది. పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్తుందో, అది సత్యమైయున్నది.

76 ఆయన మనకు ఇట్లు చెప్పినదానిని గమనించండి, “నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియున్నయెడల.” పరిశుద్ధ యోహాను 15, “నాయందు మీరు నిలిచియున్న యెడల,...” చూడండి, ఆయనయందు విశ్వాసము కలిగియుండుట. “నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియున్నయెడల, అప్పుడు మీరు మీకేది ఇష్టమో అడుగుడి.”

77 ఇప్పుడు, చూడండి, ఆయన ఎవరైయున్నాడో ఆయనకు తెలుసు, అందుకే ఆయన విశ్వాసమును కలిగియున్నాడు. తాను ఏమైయున్నాడన్నది ఆయన ఎరిగినప్పుడు విశ్వాసము ఉత్పత్తి అవ్వగలిగినది. ఇప్పుడు, “నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియున్నయెడల,” అప్పుడు మీరెవరన్నది మీకు తెలుస్తుంది. “మీకేది ఇష్టమో అడగండి, అది మీకు అనుగ్రహించబడుతుంది.”

78 ఈ రాత్రి, ప్రతీ ఒక్కరూ, ఆ ప్రార్థనా వరుసలోనికి, వచ్చి, “నేను ఒక క్రైస్తవుడను. నాకు ఎటువంటి శిక్షావిధియు లేదు. నా హృదయము నాపై దోషారోపణ చేయడంలేదని నేను——నేను ఎరుగుదును. ఈ రాత్రియే నా బాధకు ముగింపు అని ఏదో నాకు చెప్పుచున్నది” అని చెప్పినయెడల అద్భుతంగా ఉండదా? దానిని, మీరు దానిని చేయబోవుచున్నయెడల చాలు. మీరు ఇక్కడినుండి ఏదో ఒకటి పొందుకొని వెళ్తారు. మీరు ఎంత ఉద్రేకముతో వచ్చినా గాని, మీరు ఎంత చేసినా లెక్కలేదు, ఆ పరిపూర్ణమైన విశ్వాసము ఒక పదార్థముగా ప్రత్యక్షపరచబడి మరియు దానినది మీయందు గుర్తింపజేసుకునే వరకు, అది పనిచేయదు. మరియు అది అక్కడ ఉన్నట్లైతే, అప్పుడు దానినుండి మిమ్మల్ని ఏదియూ కదల్చలేదు.

79 నీవు క్యాన్సరు వ్యాధిని కలిగియుండి, మరియు సోమవారము ఉదయానికల్లా నీవు చనిపోతావని వైద్యుడు నిన్న నీకు చెప్పినట్లైతే——అట్లైతే, (నీ గుండె, మరియు నీ శ్వాస అంతా అయిపోయినది, క్యాన్సరు నిన్ను తినివేసినది, నీ రక్త ప్రవాహము పూర్తిగా క్యాన్సరుతో నిండిపోయినది, అదేమైనప్పటికినీ); మరియు ఈ యథార్థమైన విశ్వాసమనే పదార్థముతో ఏదో వచ్చి, పరిపూర్ణ విశ్వాసము నీలో ఒక పదార్థముగా చేయబడితే, అప్పుడు నీవు ఆ వైద్యుని ముఖము ఎదుటనే నవ్వుతావు.

80 మీరు వృద్ధుడైన ఏలీయావలె ఉంటారు, అతడు ఆ విగ్రహం ముందు, పైకి-మరియు-క్రిందకి నడుస్తూ, మరియు ఇట్లన్నాడు, “మీరు ఇంకొంచెం బిగ్గరగా పిలువలేరా? బహుశా వాడు దూరమున ఉన్నాడేమో.” తానేమి చేయబోవుచున్నాడో అతడు ఎరిగియున్నాడు, ఎందుకనగా ఏమి జరుగబోవుచున్నదో దేవుడు అతనికి ముందుగానే చెప్పాడు. అతడు ఇట్లన్నాడు, “ఏ దేవుడైతే అగ్ని ద్వారా సమాధానమిస్తాడో, ఆయనే దేవుడు.”

81 అందుకు “మేము ఆ ప్రతిపాదనను స్వీకరిస్తాము,” అని వారన్నారు. మరియు వారు బలిపీఠముల మీద నీళ్ళు పోసారు. మరియు వారు——వారు తమను తాము

కోసుకున్నారు, మరియు వారు ప్రతీది చేసి, మరియు ఇట్లు పిలిచారు, “ఓ బయలా! ఓ బయలా! సమాధానమిమ్ము.”

82 ఏలీయా తాను ఉండగలిగినంత ప్రశాంతంగా ఉన్నాడు. అతడు ఇట్లన్నాడు, “ఇంకొంచెం బిగ్గరగా పిలవండి,” ఇట్లన్నాడు——ఇట్లన్నాడు, “బహుశా వాడు దూరమున ఉన్నాడేమో. బహుశా——బహుశా వాడు చేపల వేటకు వెళ్ళాడేమో. బహుశా వాడు వేరే ఏదైనా చేస్తున్నాడేమో, మీరు చూడండి. వాడు బయట ఇంకెక్కడో ఉన్నాడేమో.” వారు కేవలం...కేవలం వారిని ఎగతాళి చేసాడు, ఎందుకనగా అది జరుగబోవుచున్నదని అతడు ఎరిగియున్నాడు.

83 ఓ, అతడు సమస్తమును క్రమములో పెట్టినప్పుడు గమనించండి. అతడు అక్కడికి నడిచివెళ్ళి ఇట్లన్నాడు, “అబ్రాహాము, ఇస్సాకు, మరియు ఇశ్రాయేలుయొక్క ప్రభువైన దేవా!” ఇప్పుడు అతని పేరును “మోసగాడైన” *యాకోబు,* అని అతడెన్నడూ పిలువలేదు. అతడు అతడిని “దేవుని రాకుమారుడైన” ఇశ్రాయేలు, అని పిలిచాడు.

84 “అబ్రాహాము, ఇస్సాకు, మరియు ఆ రాకుమారుడు (యాకోబు) యొక్క ప్రభువైన దేవా, నేను నీ సేవకుడనైయున్నానని ఈ దినమున తెలియజేయబడును గాక; మరియు నా కోరిక చొప్పునో, నేను కల్పించిన ఏదో ఒక విషయము చొప్పునో, నేను దీనిని చేయలేదు గాని, నీ ఆజ్ఞ చొప్పునే నేను దీనిని చేశాను; నీ చిత్తము చొప్పునే, ఏమి చేయవలెనో నీవే నాకు చెప్పియున్నావు. ఈ సంగతులు ఇక్కడ జరుగునని నీవు నాకు చూపించావు. ఇప్పుడు, నేను బలిపీఠం మీద నీళ్ళను పోసాను. నీ ఆజ్ఞ చొప్పునే నేను ఈ కార్యములన్నిటినీ చేశాను. ఇప్పుడు, దానిని తెలియజేయుము!” మరియు అతడు దానిని పలికినవెంటనే, ఆకాశము నుండి అగ్ని కురిసినది. అది కురుస్తుందని అతడు ఎంతో నమ్మకముతో ఉన్నాడు, ఎందుకనగా అతడు ఆ పదార్థమును కలిగిన్నాడు. ఎందుకని? వాక్యము దానిని చెప్పినది.

85 ఇప్పుడు, ఈ బైబిలు గ్రంథము అదే దేవునియొక్క వాక్యమైయున్నది. మరియు మీరు ఆ పదార్థమును (అనగా ఆ పరిపూర్ణ విశ్వాసమును); దేవుడు చేసిన ఈ వాగ్దానము మీదే అన్నటువంటి ఆ పదార్థమును స్వీకరిస్తే చాలును.

86 “సహోదరుడా బ్రెన్హామ్, నీవు అక్కడ నిలబడి, మరియు వివిధ రకాలైన భాషలు మరియు వివిధ విషయాలతో ప్రజలు రావడాన్ని నీవు చూస్తున్నప్పుడు నీకు ఎలా అనిపిస్తుంది? నీవు భయపడతావా?” లేదు, అయ్యా. లేదు, అయ్యా. ఆయన దానిని చెప్పాడు! ఇంతవరకు ఎప్పుడూ నేను భయపడలేదు, ఎందుకనగా ఆయన దానిని నాకు చెప్పాడు, మరియు అది సత్యమని నేను నమ్ముచున్నాను.

87 అధ్యక్షుల సమాధుల దొడ్డి వద్దకు వెళ్ళి జార్జ్ వాషింగ్‌టన్‌ను లేపమని ఈ రాత్రి ఆయన నాతో చెప్పినయెడల, రేపు ఉదయమున, “వచ్చి, అది జరుగుటను చూడండి” అని ప్రపంచమంతటినీ నేను ఆహ్వానిస్తాను. నేను ఇట్లు చెప్తాను, “మీరు తీసుకొని——తీసుకొనిరాగలిగే ప్రతీ విమర్శకుడినీ తీసుకొనివచ్చి మరియు వారిని చుట్టూ నిలబెట్టండి, మీరు దేవుని మహిమను చూడబోవుచున్నారు. మీరు కూర్చొని మరియు కొద్దిగా విశ్రాంతి తీసుకొనునట్లు ఆ కుర్చీని ఇక్కడ వేసుకోండి; నేను పిలిచిన వెంటనే, ఒక క్షణములో అతడు ఇక్కడ ఉంటాడు.”

88 ఆ రాత్రి, లేదా ఆ రోజు, ఫిన్‌ల్యాండులో ఆ చిన్న బాలుడు; చనిపోయి అక్కడ పడియున్నప్పుడు, ఒక అర్థగంటనుండి అక్కడే పడియున్నాడు, చితికిపోయాడు, అతని కళ్ళనుండి, ముక్కునుండి మరియు చెవులనుండి రక్తము కారుచున్నది; అతని చిన్న సాక్సులలో, అతని చిన్న కాళ్ళు విరిగిపోయి ఉన్నవి; మరియు అతని పాదములు తన సాక్సులనుండి బయటకు వచ్చియున్నవి, అతని బూట్లు ఎక్కడో పడిపోయినవి. నేను చూసి, మరియు నేను ఇట్లనుకున్నాను, "ఇతడే ఆ అబ్బాయి అయ్యుండాలి." నేను ఇట్లన్నాను, "హే, సహోదరుడా మూర్, మనము ఆ బైబిలు గ్రంథము వెనుక చూద్దాము."

89 సహోదరుడు లిండ్సే ఉన్నాడు, సహోదరుడు మూర్ దాని వెనుక చూశాడు: "'మరియు ఇది జరుగును అని,' **యెహోవా సెలవిచ్చుచున్నాడు**," (ఓ, మై!) "'నిత్యము పచ్చదనముగా ఉండే ఒక——ఒక దేశము అక్కడ ఉంటుంది. బండలు దగ్గరగా పేర్చబడి ఉంటాయి. ఒక చిన్న అబ్బాయి చిన్నగా కత్తిరించబడిన జుట్టును కలిగి, నడుము వద్ద గుండీలు పెట్టబడిన ఒక రకమైన దుస్తులతో ఉంటాడు, మరియు అతని పాదములు...అతని సాక్సులు పైకి లాగబడియుంటాయి. అతడు గోధుమరంగు కళ్ళను కలిగియుంటాడు, అవి వెనుకకు తిరిగి ఉంటాయి. అతడొక కారు ప్రమాదములో మరణిస్తాడు. అయితే నీవు నీ చేతులను అతనిపైన ఉంచుము, మరియు అతడు మరలా జీవములోనికి వస్తాడు.'"

90 అక్కడ అది ఉన్నది, అక్కడ వ్రాయబడియున్నది. అతడు అక్కడ పడియున్నాడు, ఆమేన్, కేవలం మాట కొరకు ఎదురుచూస్తున్నాడు. నేను ఇట్లు చెప్పాను, "ఈ బాలుడు ఇప్పటినుండి కొద్ది నిమిషాలలో బ్రతకనియెడల, అప్పుడు నేనొక అబద్ధ ప్రవక్తను, ఫిన్‌ల్యాండు నుండి నన్ను తరిమివేయండి. కానీ అతడు బ్రతికినయెడల, సాగిలపడి మరియు పశ్చాత్తాప పడండి!"

91 నేను ఇట్లన్నాను, "మరణమా, నీవు అతణ్ణి పట్టియుంచలేవు." "యేసు క్రీస్తు నామములో," దేవుని వాక్యము చొప్పున నేను అతని ఆత్మను పిలిచాను, అతడు పైకి గెంతాడు. నిజము! చూశారా? ఓ, మై! విశ్వాసము, చూడండి, స్వాధీనములోనికి తీసుకున్నది. దేవుడు దానిని చెప్పాడు, మరది అక్కడున్నది!

92 ఇప్పుడు, అదియే——అదియే దేవుడు ఈ దినమున దర్శనము ద్వారా మాట్లాడుటయై యున్నది. అయితే ఇది: ఆ దర్శనము దీనికి వ్యతిరేకముగా ఉన్నయెడల, అప్పుడది తప్పుడుదైయ్యుంటుంది; ఇది దర్శనము కన్నా గొప్పదైయున్నది. ఏ దర్శనమైనా వాక్యమునకు వ్యతిరేకంగా ఉన్నయెడల, దానిని వదిలేయండి; అది దేవునియొద్ద నుండి వచ్చినది కాదు, దేవుడు తన స్వంత వాక్యమును వ్యతిరేకించడు.

కావున, ఈ వాక్యము మీకు ఏదైనా చెప్పినయెడల అప్పుడు మీరు అదే నమ్మకమును కలిగియుండవచ్చును, మరప్పుడు ఏమి జరుగబోవుచున్నది. ఏదియూ ఉండదు,..."రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థతనొందెదరు" అని అది చెప్పినయెడల; మంచిది, సహోదరుడా, విశ్వాసము, ఆ పరిపూర్ణ విశ్వాసము, దానిని పట్టుకుంటే, నీవు...నీవు ఈ ప్రార్థనా వరుసలోనుండి వెళ్ళిన తరువాత, నీవు ఇక్కడనుండి వెళ్ళేటప్పుడు... గంతులువేస్తూ మరియు కేకలు వేస్తూ ఉంటావు, "అది అయిపోయినది!" అది అయిపోయినది! అదంతయూ ముగించబడినది, అది సమాప్తమైనది! నీ

హృదయములో ఒక విన్నపము కలిగియుండి మరియు దానికొరకు ప్రార్థన చేయబడినప్పుడు, దానికి జవాబు ఇవ్వబడుతుందని నమ్మినయెడల, దాని గురించి నీవు చర్చించేది ఏమీ లేదు, జరిగేది అదే; ఆ రక్తస్రావము గల స్త్రీకి జరిగినట్లే ఉన్నది.

93 యేసు పరిపూర్ణ విశ్వాసమును కలిగియున్నాడు. ఆయన——ఆయన దానిని కలిగియున్నాడు, మరియు ఆయన వాక్యమైయున్నాడు గనుక అది వచ్చియున్నది. మరియు మీరు వాక్యముగా మారతారు; మీరు వాక్యమును స్వీకరించిన కొలది, మీరు వాక్యముగా మారతారు. "నాయందు మీరును, మరియు మీయందు నా మాటలును నిలిచియున్నయెడల. నా మాటలు అనగా..." (*ఈ వాక్యము*) "మీలో నిలిచియున్నయెడల, అప్పుడు మీకేది ఇష్టమో అడుగుడి, మరియు అది మీ కొరకు చేయబడును." చూశారా? "మీరు ఈ పర్వతముతో 'కదిలిపొమ్ము' అని చెప్పి, మరియు సందేహింపక, మీరు చెప్పినదానిని నమ్మినయెడల, అప్పుడు మీరు ఏమి చెప్పారో దానిని మీరు పొందుకుంటారు. మీరు ప్రార్థించినప్పుడు, మీరు అడిగినదానిని పొందుకుంటామని నమ్మండి, అప్పుడు మీరు దానిని పొందుకుంటారు; అది మీకు అనుగ్రహించబడుతుంది." కాలము, శూన్యము, ఏదియూ దానిని ఎన్నడూ మార్చదు. అది జరిగియున్నదని మీకు తెలియును. అది ఇదివరకే——అది ఇదివరకే జరిగిపోయినది.

94 ఇప్పుడు, గమనించండి! ఇప్పుడు, ఆయన మనకు ఇట్లు చెప్పాడు, "నాయందు మీరును, మీయందు నా మాటలు నిలిచియున్నయెడల," పరిశుద్ధ యోహానులో, ఇక్కడ, "మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహించబడును." అలాగైతే, లేఖనములో ఒక విశ్వాసిగా, మీ స్థానమును గుర్తించండి. చూడండి, ఆయన తన స్థానమును గుర్తించినట్లే, మీరు మీ స్థానమును గుర్తించవలసియున్నది.

95 "క్రీస్తు వచ్చుననియు, మరియు క్రీస్తు ఏమి చేస్తాడన్నదంతయు వ్రాయబడలేదా?" ఆ ఉదయమున, ఆయన క్లెయోపాతో మరియు వారితో ఇట్లు చెప్పాడు, "లేఖనములలో ఈ విధంగా వ్రాయబడలేదా వారు...ఆయన శ్రమపడి మరియు పిదప చంపబడి మరియు మూడవ దినమున లేచునని వ్రాయబడలేదా?" ఇట్లు చెప్పాడు, "గ్రహింపులేకుండా మీరెందుకని ఇంత మందమతులుగా ఉన్నారు?"

96 మరియు వారు ఇట్లనుకున్నారు, "మై, ఈ మనుష్యుడు మిగతావారి కన్నా విభిన్నముగా మాట్లాడుచున్నాడు." వారు సత్రములోనికి వచ్చినప్పుడు, అది ఆయనేనని, కనుగొన్నారు. చూడండి, ఆయనను గుర్తుపట్టలేకుండా వారి కన్నులు మూయబడినవి. చూడండి, ఆయన అదే లేఖనమును ఎత్తిచూపిస్తూ ఉన్నాడని వారికి తెలియును మరియు అది ఆయనేనని వారు గుర్తించారు.

97 ఇప్పుడు, మీరు దేనికొరకైతే అడుగుచున్నారో దానిని నమ్మవలసియున్నారు. మీరొక విశ్వాసియైనయెడల, మిమ్మల్ని మీరు ఒక విశ్వాసిగా గుర్తించండి. ఈ సంగతులు మీ కొరకేనని గుర్తించండి.

98 మీ జీవితములో దోషారోపణ ఉన్నయెడల, ముందు దానిని సరిచేసుకోండి. చూశారా? మీపై దోషారోపణ కలిగియున్నయెడల...నేను...లేదా ఓరల్

రాబర్ట్సను మరియు——మరియు విశ్వాసము కలిగియున్న ఒక డజనుమంది ఇక్కడకు వచ్చి మీ కొరకు ప్రార్థించడాన్ని మీరు కలిగియుండవచ్చును, మరియు పైకి క్రిందికి దూకవచ్చును, మరియు లీటర్ల కొలది నూనెను మీ మీద పోయవచ్చును, అది——అది ఇంకనూ అది——అది కదలదు. అది నిజము.

99 దానికి ఓరల్ యొక్క మీటింగులలో ఏమి తక్కువున్నది? నేను వారిని ప్రార్థనా వరుసలో పట్టుకుంటాను. ఆయన ఇట్లు చెప్పడాన్ని మీరు వింటారు, "నీకు ఇదివరకే ప్రార్థన చేయబడినది. ఒక నల్లని జుట్టు కలిగిన మనిషి, అతడు భారీ కాయం గలవాడు, పెద్ద దవడలు గలవాడు." అది ఓరల్ రాబర్ట్సే. చూశారా? "మరియు అది ఫలానా, ఫలానా పేరుగల; ఒక ఫలానా నగరములోనైయున్నది."

100 "అవును, అది నిజము." చూశారా?

101 "ఫలానా-మరియు-ఫలానా వ్యక్తి చేత నీవు ప్రార్థించబడ్డావు." చూడండి, ఆ విధంగా ఉంటుంది. "అయితే ఇదిగో అసలు విషయం ఇది. ఇదిగో నీ సమస్య ఇది." చూశారా? "వెళ్ళి ఆ విషయాన్ని సరిచేసుకో. అక్కడకు వెళ్ళి మరియు ఆ పాపమును నీ భర్త వద్ద ఒప్పుకో, నీ భార్య వద్ద ఒప్పుకో. వెళ్ళి దీనిని చేయుము." నీవు దానిని సరిచేసుకునేంత వరకు, నీ కొరకు ఎవరు ప్రార్థించినాగానీ, అది నీకు ఏ మంచియూ చేయదు. నీ హృదయములో దోషారోపణ ఉన్నది, మరియు దోషారోపణగల ఆ హృదయములోనికి దేవుడు రాడు. చూశారా? దేవుడు దానిలో నివసించడు; నీవు దానిని సరిచేసుకోవలసియున్నావు. పిదప నీవు సరిచేసుకున్నప్పుడు, నీవు తప్పనిసరిగా విశ్వాసమును కలిగియుండవలసియున్నది. సమస్తమునూ సరిగ్గా ఉన్నయెడల, అప్పుడు నీవు విశ్వాసమును కలిగియుండి మరియు దానిని నమ్మవలసియున్నది. భయపడవద్దు.

102 యోబు గ్రంథములో, ఇక్కడ ఇట్లు చెప్పబడినది, "యోబు భయపడెను." మరియు అతడు దేని గురించి భయపడ్డాడో, అదే వాస్తవంగా సంభవించినది. దానిని ఏది తీసుకొనివచ్చింది? అతనియొక్క భయమే. దానిని జరిగించినది అదే. అతని విశ్వాసము దానినుండి అతడిని కాపాడియుండేది, కానీ అతని...అతని భయము దానిని అతనికి సంభవింపజేసినది. అది జరుగుబోతుందని అతడు భయపడ్డాడు, మరియు అదే జరిగినది. ఇప్పుడు, అది జరుగదని——అతడు ఎరిగియుంటే, అది జరిగియుండేది కాదు. నా భావము మీరు గ్రహించారా?

103 మీరు ప్రార్థనా వరుసలోకి వచ్చినప్పుడు, "బహుశా నేను చాలినంత విశ్వాసమును కలిగిలేనేమో"; అని మీరు భయపడినయెడల, ఏం కంగారుపడకండి, అది ఎన్నడూ జరగదు. చూశారా? అయితే అది జరుగుతుందని, మీరు ఎరిగియున్నయెడల, అది జరుగుతుంది. చూశారా? చూడండి, అది ఒక విషయముయొక్క పదార్థమైయున్నది. ఈ సంగతులు అతని మీదకి వచ్చునని యోబు భయపడ్డాడు, మరియు అవి వచ్చినవి. మీ వ్యాధి మిమ్మల్ని విడిచిపెట్టునని...లేదా విడిచిపెట్టదని మీరు భయమును కలిగియుంటే, అది విడిచిపెట్టదు. అయితే అది విడిచిపెడుతుందని మీరు విశ్వాసమును కలిగియుంటే, అది విడిచిపెడుతుంది.

104 మీరు ఏ వైద్యుడినైనా అడగండి. మొట్టమొదటిగా అతడు మీతో ఏమి

చేపించడానికి ప్రయత్నిస్తాడంటే, అతడు మీకిస్తున్న ఔషదములో నమ్మకము కలిగియుండునట్లు చేస్తాడు. దానిలో మీకు నమ్మకము లేనట్లయితే, మీరు దానిని వదిలేయడం మంచిది. చూశారా? నిశ్చయముగా! అటువంటప్పుడు అదేమిటి? స్వస్థతను చేసేది విశ్వాసమే; అన్నివేళలా దానిని చేసేది విశ్వాసమే.

105 పేతురు, అతడు భయపడేంతవరకు కూడా అతడు బాగానే ఉన్నాడు. అతడు నీటి మీద నడవగలడని, వాక్యము అతనికి చెప్పినది. మొదట అతడు భయపడ్డాడు, అది ఒక—ఒక భూతమని అతడు అనుకున్నాడు, మరియు అతడు ఇట్లన్నాడు, "ప్రభువా, అది నీవే అయితే, నీళ్ళమీద నడిచి నీయొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్ము."

106 "రమ్ము" అని అన్నాడు. ఇప్పుడు అది సరిగ్గా యాకోబు 5:14, మరియు మార్కు 16 వలెనే ఉన్నది. అదే దేవుడు దానిని చెప్పాడు, "రమ్ము," అని అన్నాడు. మరియు కావున అతడు నడవడం ప్రారంభించాడు. అతడు అంతా సరిగ్గానే చేసాడు, దోనెనుండి బయటకు దిగి, నడవడం మొదలుపెట్టాడు...

107 అంతట సముద్రములో ఒక గొప్ప తుఫాను రేగినదని, మీకు తెలుసు; ఇక్కడున్న ఈ కొండలకంటే పెద్దవైన, తెల్లటి తరంగాలు రేగినవి, వాటిపై ఆ నురుగ ఎగసిపడుచున్నది; భయంకరముగా, బహుశా, పదిహేను, ఇరవై అడుగుల ఎత్తున నురగతో, ఆ తెల్లని కెరటాలు రేగినవి. మరియు అతడిట్లు అడగటానికి అదొక భయంకరమైన విషయమైయున్నది, "ప్రభువా, అది నీవే అయితే,..." చూడండి, ఆయన చూచుటకు ఒక...అక్కడ ఒక నీడవలె లేదా ఒక భూతమువలె కనిపించాడు. అతడు ఇట్లన్నాడు, "అది నీవే అయితే, నీళ్ళమీద నీయొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్ము."

108 యేసు ఇట్లన్నాడు, "రమ్ము."

109 మరియు అతడు క్రిందికి దిగి, ఇట్లన్నాడు, "అది ప్రభువే, నేను నడుస్తాను." కానీ ఎప్పుడైతే అతని దృష్టి ఆ అలల మీదకు మళ్ళినదో, అప్పుడు అతడు భయపడ్డాడు. అతని మనస్సులోనికి ఏమి వచ్చినది? మొదటి విషయము, అతడు..."వాక్యము నాకు నడవమని చెప్పినది గనుక నేను నడుస్తాను." మరియు తరువాత విషయము, అతడు చూసాడు...మంచిది, అతడు అతనియొక్క లక్షణాలవైపు చూశాడు; అతడు అక్కడ బయటకు చూసి మరియు ఆ కెరటాలు ఎంత పెద్దవిగా ఉన్నవో చూసాడు, మరియు అతడు భయపడ్డాడు; మరియు అతడు భయపడినప్పుడు, అతడు మునిగిపోవుచుండెను. చూశారా? దేని గురించి అతడు భయపడ్డాడో, అదే జరిగినది! అతడు దేనిని నమ్మాడో, అదే జరిగినది! అతడు నడవగలడని అతడు నమ్మినప్పుడు, అతడు నడిచాడు; అతడు నమ్మి మరియు అతడి నమ్మకములో, భయపడినప్పుడు, అప్పుడు అతనియొక్క పదార్థము అతడిని విడిచిపెట్టినది. చూశారా? అతడు ఇంకను విశ్వాసాన్ని కలిగియున్నట్లు చూపించుకున్నాడు, కానీ అతడు ఆ పదార్థాన్ని కలిగిలేడు. ఆ పదార్థమైతే నేరుగా ఆ కెరటాల మీదనుండి వెళ్ళి మరియు సరిగ్గా ఆయన వద్దకు వెళ్ళియుండేవాడు, చూడండి, అతడు పరిపూర్ణమైన విశ్వాసమును కలిగియుంటే చాలు. చూశారా? కానీ అతడు దానిని కలిగిలేడు. తాను కలిగియున్నాడని అతడు అనుకున్నాడు. ప్రారంభములో అతడు కలిగియున్నాడు, అతడు సాహసం చేయడానికి ఇష్టము కలిగియున్నాడు, "ఇంకేమి, దీనిని చేయుమని ప్రభువే

నాకు చెప్పాడు, ఇది తప్పక జరుగవలసియున్నది.” కావున అతడు నేరుగా పడవలోనుండి క్రిందకు అడుగుపెట్టి, మరియు నడవడం ప్రారంభించాడు. అతడు ఆ——ఆ——ఆ అలల గురించి, అవి ఎంత విరుద్ధంగా ఉన్నాయన్నదాని గురించి అసలు ఆలోచించనేలేదు. వాటి గురించి అతడు తన మనస్సులో అస్సలు తలంచలేదు.

110 ఇప్పుడు, మీరు ఆలోచించడం మొదలుపెట్టినప్పుడు, “సరి, ఇప్పుడు ఆగు. మరి, మీకు తెలుసు, నేను చాలాకాలమునుండి వ్యాధితో ఉన్నాను, నేను...” ఆగండి! మీరు తిరిగి ఆ పడవలోనికి వెళ్ళడం మంచిది. చూశారా? చూశారా? అయితే మీరు దాని గురించి ఆలోచించడం ఆపివేసినప్పుడు,...

111 “అబ్రాహాము తన మృతతుల్యమైన శరీరమును గాని, లేదా, మృతతుల్యమైన శారాయొక్క గర్భమును గాని లెక్కచేయలేదు.” అతడు దాని గురించి ఆలోచించలేదు, దానిని కనీసం పరిగణించలేదు. అది——అది అవగాహనలోనికి కూడా తీసుకురాబడలేదు. అతడు అస్సలు లెక్కలోకి తీసుకోనేలేదు; అతడు కేవలం దేవుడు ఏమి చెప్పాడో దానిని మాత్రమే లెక్కచేసాడు, మరియు అతడు అలాగే ముందుకు కొనసాగిపోయాడు. పేతురు అలా——అలా చేసినంతసేపు, అతడు నడిచాడు.

112 అయితే యేసు ఏ ఒక్క వ్యక్తి కూడా ఎరుగనటువంటి ఒక ప్రపంచములో జీవించాడు, ఆయన ఒక వింత వ్యక్తియైయున్నాడు. తాను ఏమైయున్నాడు అనేదానిలో, పరిపూర్ణమైన దేవునిలో పరిపూర్ణమైన విశ్వాసముగల ప్రపంచములో ఆయన జీవించాడు. మనము ఏమైయున్నాము అనేదానిలో, ఒక పరిపూర్ణమైన క్రైస్తవ విశ్వాసంతో మనము జీవించినయెడల, లోకానికి మనము మర్మమైనవారిగా ఉంటాము; ప్రజలు మిమ్మల్ని అర్థం చేసుకోలేరు. మీరు ఆత్మలో నడుస్తారు. ఆత్మ ఏమి చెప్తాడో, మీరు దానిని చేస్తారు. ఆయన దేనిని చేయవద్దని చెప్తాడో, మీరు దానిని చేయరు. అప్పుడు ప్రజలు ఇట్లనడం మొదలుపెడతారు...వారు...వారికి మీరు ఒక——ఒక మర్మయుక్తమైన వ్యక్తిగా ఉంటారు.

113 విశ్వాసులందరి విషయములో అలాగే ఉన్నది, వారు మర్మయుక్తమైనవారు. ప్రజలు అర్థము చేసుకోలేరు, ఎందుకనగా వారికివారు ఒక ప్రపంచములో జీవిస్తారు. మిగతా ఎవ్వరు తాకలేనటువంటి ఒక ప్రపంచములో యేసు జీవించాడు. శిష్యులు ఆయనను అర్థం చేసుకోలేకపోయారు. ఆయన వారితో మాట్లాడినప్పుడు, వారు ఇలా అన్నారు. అప్పుడు వారు ఇలా అడిగారు, “ఎందుకు, నీవు——నీవు ఉపమానరీతిగా మాట్లాడుచున్నావు! మేము దీనిని గ్రహించలేకపోవుచున్నాము. ఇది ఎలా సంభవించగలదు?” చూడండి, ఆయన జీవించిన ప్రపంచములో వారు లేరు. చూడండి, వారు ఆయనను అర్థము చేసుకోలేకపోయారు, ఎవరునూ ఆయనను అర్థము చేసుకోలేకపోయారు.

114 మరియు కావున ఒక వ్యక్తి విశ్వాసము ద్వారా జీవించుచున్నప్పుడు మరియు విశ్వాసము ద్వారా నడుచుచున్నప్పుడు, మరి నా భావమేదనగా పదార్థము వంటి విశ్వాసము, అప్పుడు అతడు ప్రపంచమంతటినుండి వేరైపోయి ఒక్కడిగా ఉంటాడు మరియు క్రీస్తులో ఒక నూతన సృష్టి అవుతాడు. అక్కడే, ఇప్పుడు మీరు వధువుయొక్క పదార్థములోనికి వెళ్ళుచున్నారు. చూశారా? చూశారా? చూశారా? ఇప్పుడు, మీరు ఎత్తబడే స్థితిలోనికి వెళ్ళుచున్నారు.

అది మనలో ప్రతీ ఒక్కరికీ వర్తిస్తుంది; సంఘకాపరికి, డీకన్లకు, ధర్మకర్తలకు మాత్రమే కాదు. అది సాధారణ ప్రజలందరికీ వర్తిస్తుంది, ప్రతీ వ్యక్తి వేరే ఒక ప్రపంచములో దేవునితో ఒంటరిగా నడుస్తాడు. నీవు ఈ రాజ్యములోకి బాప్తిస్మము పొందావు, మరియు దానిలో నీవు మరియు దేవుడు తప్ప ఎవరును ఉండరు. చూశారా? ఆయన ఆదేశాలు ఇస్తాడు, మరియు నీవు వాటిని మోసుకొని వెళ్తావు. ఆయన ఏమి చెప్పినప్పటికీ, ఎక్కడనూ ఒక్క సందేహపు ఛాయయైనా లేకుండా, నీవు కొనసాగిపోతావు. ప్రభువు *దీనిని* నీకు చెప్పినయెడల, దానినుండి నిన్ను వేరు చేయునట్లు నీతో ప్రపంచములోనే ఎవ్వరు మాట్లాడలేరు, నీవు అదేరీతిగా ముందుకు సాగిపోతావు. ఇప్పుడు మీరు పరిపూర్ణ విశ్వాసములోనికి వచ్చుచున్నారు, విఫలము అవ్వలేనటువంటి పరిపూర్ణమైన పరిపూర్ణత. ఆ విశ్వాసము ఎన్నడూ విఫలము కాదు. అవును, తనయొక్క పరిపూర్ణ విశ్వాసముతో ఆయన వారికి ఒక మర్మముగా ఉన్నాడు; మరియు ఇప్పుడు పరిపూర్ణ విశ్వాసము కలిగియున్నవారి విషయము ఆలాగే ఉన్నది, వారు ఇతరులకు మర్మయుక్తముగా ఉన్నారు.

115 "అపవాదిని ఎదిరించమని, అప్పుడు వాడు మనయొద్ద నుండి పారిపోవునని" మనకు బోధించబడినది. ఇప్పుడు, *ఎదిరించుట* అనగా కేవలం "వాడిని తిరస్కరించుట"; కేవలం వాడిని *ఎదిరించండి*, అనగా "కేవలం దానినుండి దూరముగా వెళ్ళిపోండి." దేవుడు ఒక విషయమును చెప్పినప్పుడు; వాడు మీకు ఏమి చెప్పుటకు ప్రయత్నిస్తున్నా లెక్కలేదు, మీరు కనీసం వాడి మాటను విననైనా వినరు. మీరు-‐-ఆత్మ చెప్పుచున్న విషయము తప్ప మిగతా ఏదియు మీ చెవులకు వినబడదు. చూశారా? "చెవిగలవాడు (అనగా వినగలిగేవాడు) సంఘములతో ఆత్మ చెప్పుచున్నదానిని చూచునుగాక"; వినగలిగే సాధకము కలిగియున్నవాడు, సంఘములతో ఆత్మ చెప్పుచున్నదానిని పట్టుకోగలడు. చూశారా?

116 సాతాను ఏమి చెప్పినను, "సరి, నేను అసలు చేయలేను-‐-" దానితో ఎటువంటి సంబంధము లేదు-‐-"సరి, నీవు *దానిని* బోధిస్తే, ఆ సంఘశాఖ నిన్ను బయటకు-‐-" దానితో ఎటువంటి సంబంధమూ లేదు, అతడు అదే విధంగా ముందుకు కొనసాగిపోతాడు.

117 "చెవిగలవాడు, ఆత్మ సంఘములతో చెప్పుచున్నమాట వినునుగాక." మీకు తెలుసా, బైబిలు గ్రంథము, అది ఎల్లప్పుడూ స్థిరముగా దానిని చెప్తూనేయున్నది. "విశ్వాసము గలవానికి. వినుటకు చెవిగలవాడు, వినునుగాక." చూశారా? "జ్ఞానము గలవాడు, మృగముయొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము." ఈ విభిన్నమైన విషయాలన్నియు ఉన్నవి. "వారు వీటిని పొందుకొనునట్లు, కలిగియున్నవాడు, మిగతావారికి దానిని చెప్పునుగాక."

118 మరియు అది మనము ఇప్పుడు మాట్లాడుకొనుచున్న విశ్వాసము ద్వారాయైయున్నది, విశ్వాసమును, ఆ పరిపూర్ణమైన విశ్వాసమును మీరు కలిగియుండవలసియున్నది; "అవును!" అని చెప్పే ఆ విశ్వాసమును కలిగియుండవలసియున్నది, దేవుడు "అవును" అని చెప్పినప్పుడు, "కాదు" అని చెప్పేది ఏదియు లేదు. చూశారా? ఆయన "అవును," అని చెప్పినప్పుడు, అది "అవును!" ఇక మరేదియు దానిని మీనుండి ఎన్నడూ తీసివేయలేదు.

119 ఆయనయొక్క పరిపూర్ణ విశ్వాసముతో, ఆయన ఎంతో వింతగా ఉన్నాడు. మరియు దయ్యము ఆయన వద్ద ఎంతోసేపు లేడు. ఈ ఉదయకాలపు పాఠములో దానిని మనము చూశాము. అబద్ధముతో నిండిన ఆ——ఆ గొప్ప పెద్ద మేథాసంబంధమైన యోచనతో వాడు వచ్చినప్పుడు, వాడు అక్కడకు వచ్చినప్పుడు వాడు యేసును మోసము చేయబోయాడు, మరియు వాడు ఒక పదివేల వోల్టుల విద్యుత్ తీగను తాకాడని వాడు కనుగొన్నాడు: వాడు తిరిగి నేరుగా వెనుకకు విసిరివేయబడ్డాడు. అవునండి. ఆయన ఇట్లు చెప్పాడు, "మనుష్యుడు రొట్టెవలన మాత్రమే జీవించడని, వ్రాయబడియున్నది!" వ్వూ! అప్పుడు వాడికి షాక్ కొట్టినది.

తరువాతసారి వాడు కొంచెం మృధువుగా వచ్చాడు, వాడు ఇట్లన్నాడు, "ఇప్పుడు నీవు ఒక గొప్ప వ్యక్తివి, ఇక్కడ పైన నిన్ను నీవు హెచ్చించుకొని, ఏదో ఉన్నతమైనవానివలె ఉండవచ్చును కదా."

120 ఇట్లు అన్నాడు, "సాతానా, నా వెనుకకు పొమ్ము." ఓ, మై, వాడు దేనిని కలుసుకున్నాడు కదా! మరియు "నీ దేవుడైన ప్రభువును నీవు శోధింపవలదు." చూడండి, తాను ప్రభువైన దేవుడైయున్నాడని ఆయన సాతానుడికి నిరూపించాడు. "'నీవు శోధింపవలదు' అని వ్రాయబడియున్నది..."

121 ఇప్పుడు, ఆయన ప్రభువైన దేవుడని సాతానుడికి తెలియకయున్న——యెడల, "ఒక్క నిమిషం ఆగు, నీవు ఆ వ్యక్తివి కాదు," అని వాడు చెప్పియుండేవాడు. అయితే ఆయనతో దాని గురించి వాదించలేకుండునట్లు వాడికి ఎక్కువే తెలిసియున్నది.

122 ఏ స్థలమందు నిలబడవలెనో ఆయన ఎరిగియున్నాడు. ఆయన ఇట్లన్నాడు, "నీ దేవుడైన ప్రభువును నీవు శోధింపవలదు." మరియు ఆయన అదేయైయున్నాడు. మరియు దానిని చెప్పుటకంటే సాతానుడు బాగుగా ఎరిగియున్నాడు, ఎందుకనగా నీ దేవుడైన ప్రభువు తానేయైయున్నాడని యేసుయొక్క క్రియలు ఇదివరకే నిరూపించినవి.

123 ఇప్పుడు మరొక విషయాన్ని గమనించండి. పరిపూర్ణ విశ్వాసము పరిస్థితులన్నిటి మీద అధికారమును కలిగియుంటుంది. పరిపూర్ణ విశ్వాసము పరిస్థితులన్నిటినీ నియంత్రిస్తుంది. అది ఏమైనప్పటికినీ, అది దానిని దానియొక్క ఆధీనములోనికి తీసుకుంటుంది. ఇప్పుడు, గమనించండి! మీరు దేనినైనా నమ్మినప్పుడు, దేనినైనా చేస్తున్నప్పుడు, మరియు మీరు ఏమి చేస్తున్నారో దానిలో మీరు విశ్వాసము కలిగియున్నప్పుడు; ఆ పరిస్థితి ఏ విధంగా ఉన్నప్పటికినీ, దానితో ఎటువంటి సంబంధమూ లేదు. చూడండి, ఇది ఆ పరిస్థితిని నియంత్రిస్తుంది. ఒకవేళ అది అనారోగ్యంతో నిండిన ఒక——ఒక గదిలో అయ్యుండి, మరియు ఈ ఫలానా విషయము జరుగబోవుచున్నదని ప్రభువు మీకు బయలుపరచినయెడల, మీరు కేవలం దానిని పలికి మరియు కొనసాగిపోండి.

124 "ఓ, అది...?" ఇక ఏ విధమైన ప్రశ్నలూ అడుగవద్దు. అది ఇదివరకే జరిగిపోయినది, కేవలం అలా ముందుకు కొనసాగుతూనే ఉండండి. చూశారా? అది పరిస్థితులన్నిటినీ నియంత్రిస్తుంది. "మంచిది, మీరు దీనిని చేస్తే, ఫలానా-మరియు-ఫలానావారు చేస్తారు..." అది...మీరు చూడండి, అది ఇదివరకే దానిని ఆధీనములోనికి తీసుకున్నది. చూశారా?

125 దేవుడు దానిని చేస్తాడు అని విశ్వాసము నమ్ముతుంది. “ఆయన దానిని ఎలా చేస్తాడో నాకు తెలియదు, కానీ ఎలాగైనను ఆయన దానిని చేస్తాడు.” చూశారా? అది పరిస్థితులన్నిటినీ నియంత్రిస్తుంది.

126 ఇంకా విశ్వాము మరియు ప్రేమ సంబంధము కలిగియున్నవి, ఎందుకనగా మీరు ప్రేమను కలిగియుంటేనే తప్ప మీరు విశ్వాసమును కలిగియుండలేరు, ఎందుకనగా ప్రేమకు మూలాధారమైనట్టి ఆ దేవునిలోనే మీ విశ్వాసము ఉన్నది. విశ్వాసము మరియు ప్రేమ కలిసి పనిచేస్తాయి.

127 ఇక్కడ, ఒక యౌవ్వన జంటవలె ఉన్నది. మీరు ఒక యౌవ్వనస్థుడిని మరియు యౌవ్వనస్థురాలిని తీసుకోండి, మరియు వారిద్దరూ ప్రేమ...వారు ఒకరితోనొకరు ప్రేమలో పడతారు. మరియు వారు అలా కలిసి కొనసాగుతూ ఒకరి గురించి ఒకరు ఎక్కువగా తెలుసుకుంటూ ఉన్నప్పుడు, వారిద్దరి హృదయాలు ఒక్కటిగా కొట్టుకోవడం మొదలవుతుంది. చూశారా? వారు—వారు... అప్పటికింకా వారు భార్యాభర్తలు కాదు, అయిననూ వారి ప్రేమ వారిద్దరినీ ఒక్కటిగా బంధిస్తుంది, మరియు వారిద్దరు కూడా ఒకరిపై ఒకరు నమ్మకము కలిగియుంటారు. ఇప్పుడు, వారు నిజముగా ఒకరినొకరు ప్రేమించుకొనుచున్న యెడల, నిజముగా ప్రేమించుకొనుచున్న యెడల, మరియు ఈ అమ్మాయి నిన్ను ప్రేమించుచున్నదని నీవు ఎరిగియున్నయెడల మరియు—మరియు నీవు ఆమెను ప్రేమించుచున్నావని ఆమె ఎరిగియున్నయెడల, మీరు ఒకరిపై ఒకరు నమ్మకమును (విశ్వాసమును) కలిగియుంటారు, మీరు ఒకరిపై ఒకరు విశ్వాసమును కలిగియుంటేనే; మీరు విశ్వాసమును కలిగిలేనియెడల, అప్పుడు నీవు ఆమెను పెండ్లి చేసుకోకపోవడం మంచిది. చూశారా?

128 గమనించండి, మీరు విశ్వాసమును కలిగియుండవలసియున్నారు. మరియు మీరు వారిని వేరుచేసి, దక్షిణపు చివరున ఒకరిని మరియు ఉత్తరపు చివరున మరొకరిని ఉంచినా సరే, వారు ఎక్కడ ఉన్నాగానీ, ఇంకనూ అక్కడ ఒకరి కొరకు ఒకరిలో ఆ ప్రేమ కొట్టుకుంటూనే ఉంటుంది. వారు ఒకరియెడల మరొకరు చాలా నమ్మకంగా ఉంటారు, ఎందుకనగా వారు ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. మరియు మీరు ప్రభువును ప్రేమించుచున్నయెడల, కేవలం నరకమును తప్పించుకోవడానికి ప్రయత్నించడం కాదు గాని, ప్రభువును మీరు ప్రేమించుచున్నట్లైతే, అప్పుడు మీరు దేవునియందు విశ్వాసమును కలిగియుంటారు; చూడండి, మీరు ఆయనను ప్రేమిస్తేనే.

129 ఒక—ఒక యౌవ్వన అమ్మాయి వలె...కొద్ది కాలం క్రితమే, ఇక్కడ లూయివిల్‌లో జరిగినది. ఒక స్త్రీ, ఆమె ఒక—ఆమె ఒక, చాలా సంవత్సరాలుగా ఒక క్రైస్తవురాలైయున్నది, కానీ తన భర్త మాత్రము...ప్రేమలో పడినది, ఆమె ఈ వ్యక్తితో ప్రేమలో పడినది. ఒక రెండు సంవత్సరాల క్రితంనుండి, అతడు ఒక క్రైస్తవునిగా ఉంటున్నాడు. మరియు కావున వారు వివాహము చేసుకున్నారు; వారు ప్రేమించుకున్నారు మరియు ఒకరిపై ఒకరు నమ్మకాన్ని కలిగియున్నారు, మరియు వారు వివాహము చేసుకున్నారు. మరియు ఆ స్త్రీ ఆ పురుషునితో ఇట్లు చెప్పినది, ఇలాగన్నది, “హబ్బీ, నీవు ఒక యౌవ్వన క్రైస్తవుడవు గనుక, నీకు ఇది ఎంతో కష్టముగా ఉంటుంది. నీవు ఎంతో విషయాన్ని ఎదుర్కోవలసివచ్చినది.” అది త్రాగుడు విషయమైయున్నది. ఇట్లన్నది, “నీవు ఎంతో విషయాన్ని

ఎదుర్కోవలసివచ్చినది." ఇంకా ఇట్లు చెప్పినది, "నీవు చాలా భయంకరముగా శోధించబడతావని నాకు తెలుసు." మరియు ఇట్లు చెప్పింది, "ఇప్పుడు నీవు ఒక విషయం తెలుసుకోవాలని నేను కోరుచున్నాను. ఇప్పుడు, ఒకవేళ నీవు పడిపోవడమనేది జరుగుతే, నీవు శోధనలో పడి మరియు చుట్టివేయబడితే, ఇంటినుండి దూరముగా వెళ్ళిపోవద్దు; నీవు మరలా వెనుకకు రా. నీవు నేరుగా ఇక్కడికి రా, 'ఎందుకనగా నేను——నేను సరిగ్గా ఇక్కడే నీ కొరకు ఎదురుచూస్తూ ఉంటాను, మరియు నీవు విజయము పొందేవరకు మరలా దానిగూర్చి ప్రార్థన చేయుటకు నేను నీకు సహాయము చేస్తాను. నేను నీతో నిలిచియుంటాను, ఎందుకనగా నేను నిన్ను పెళ్ళి చేసుకున్నప్పుడు, నేను నిన్ను ప్రేమించాను గనుక నేను నిన్ను పెళ్ళి చేసుకున్నాను. మరియు నీవు ఎటువంటివాడవైనా గాని, నేను ఇంకనూ నిన్ను ప్రేమిస్తున్నాను."

130 అది జరిగిన కొన్ని రోజుల తరువాత, అతడు క్రింద వేడిమి ఉత్పత్తి చేయు గదిలో తన సహచరులతో కలిసి తన భోజనమును తింటుండగా, ఈ విషయము గురించి అతడు వారితో చెప్పుచున్నాడు, ఇట్లన్నాడు, "ఇప్పుడు, ఒక వ్యక్తి నిన్ను అంతగా ప్రేమిస్తుంటే, ఒక పురుషుడు ఎన్నడైనా ఏ తప్పైనా ఎలా చేయగలడు?" చూశారా?

131 విషయం అదే. అటువంటి నమ్మకాన్ని మీరెలా——ఎలా దాటగలరు?

132 మరియు నేను ఈ ఉదయమున మాట్లాడినరీతిగా, మనము పాపులుగా ఉన్నప్పుడు, దేవుడు లేనివారమై; పరదేశులుగా ఉన్నప్పుడు, ఈ లోకములో, ఆ చెత్త బురద ఊబిలో ఉన్నప్పుడు, దేవుడు మనయొద్దకు వచ్చాడు! దేవుడు నిన్ను వెదికాడు, నీవెన్నడూ దేవుడిని వెదుకలేదు. "తండ్రి మొదటిగా ఆకర్షిస్తేనే గాని, ఎవడునూ నాయొద్దకు రాలేడు." మరియు నీవేమైయున్నావో, ఆ మురికి గుంటలోనికి దేవుడు దిగి వచ్చాడు, మరియు నిన్ను వెతికి, మరియు నిన్ను బయటకు తీసుకొనివచ్చాడు! అదియే ఒక పరిపూర్ణ ప్రేమను కలిగించవలసియున్నది. గతంలో నీవేమైయున్నావో చూడు, మరియు ఇప్పుడు నీవేమైయున్నావో చూడు. ఆలాగు చేసినది ఏమిటి? నిన్ను ప్రేమించుచున్న ఒకరు దానిని చేశారు! అలాంటప్పుడు, ఆయన నీకు దేనిని వాగ్దానము చేసాడో దానిలో నీవు విశ్వాసముంచలేవా? నిజమైన యథార్థమైన ప్రేమ ఆయన వాక్యములో ఒక నమ్మకాన్ని సృష్టిస్తుంది.

133 నేను ఏమీ కానప్పుడు ఆయన నన్ను పట్టుకున్నాడు. ఇంకనూ నేను ఏమీ కాను, కానీ నేను ఆయన చేతిలో ఉన్నాను. చూడండి, ఆయన నన్ను పట్టుకున్నాడు. మరియు నేను ప్రేమించబడలేని స్థితిలో ఉండగా ఆయన నన్ను ప్రేమించాడు. నీవు ప్రేమించబడలేని స్థితిలో ఉన్నప్పుడు ఆయన నిన్ను ప్రేమించాడు, అయితే ఆయన నిన్ను మార్చివేశాడు. ఆ నల్లజాతీయ సహోదరి, ఆ సమయంలో తన సాక్ష్యంలో చెప్పినట్లే ఉన్నది, "నేను——నేను ఉండాల్సిన రీతిగా నేను లేను, నేను కోరుచున్న రీతిగా నేను లేను, పిదప నేను ఇంతకుముందు ఉన్నరీతిగా కూడా నేనిప్పుడు లేను!" ఆమె ఎక్కడికో వచ్చినదని ఆమె ఎరిగియున్నది, ఏదో జరిగినది. మరియు ఆ విధంగానే ఇది ఉన్నది. దేవుడు, నేను ఆయనకు పరదేశిగా ఉన్నప్పుడు, ఆయన నన్ను పట్టుకొని మరియు పైకి లేపడానికి క్రిందకు దిగివచ్చేంతగా నన్ను ప్రేమించినయెడల, ఆయన నన్ను

ఉపయోగించుకోవాలని కోరుచున్నాడని అదియే నాకు నమ్మకాన్ని ఇస్తుంది. ఆయన దానిని చేయడంలో ఒక ఉద్దేశ్యమును కలిగియున్నాడు. ఆయన నాలో దేనినో చూసియున్నాడు. ఆయన నీలో దేనినో చూసియున్నాడు. నిన్ను రక్షించడంలో ఆయనకు ఒక ఉద్దేశ్యమున్నది, ఈనాడు రక్షింపబడని ప్రజలను చూడు. నీ స్థానములో ఆయన తీసుకోగల లక్షలాది మంది ప్రజలను చూడు, కానీ ఆయన నిన్ను తీసుకున్నాడు. ఆమేన్! నీ స్థానమును ఏ వ్యక్తి కూడా తీసుకోలేడు. ఆమేన్! నీవు దేవునియొక్క ఏర్పాటులో ఉన్నావు. ఎవరును దానిని చేయలేరు. నీ యెడల అది ఆయనకున్న ప్రేమయైయున్నది.

134 అటువంటప్పుడు, నీ ప్రేమ తిరిగి ఆయనకు చేరదా? మరియు అక్కడొక ప్రేమ వ్యవహారము ఉంటుంది. పరిస్థితి ఎలాంటిదైనా గాని, దానియొక్క స్థితిగతులు విశ్వాసమును కలిగించే ఈ ప్రేమ ద్వారా నియంత్రించబడతాయి: అనగా దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు నీవు దేవుడిని ప్రేమిస్తున్నావు, మరియు మీరు ఒకరినొకరు ప్రేమించుకొనుచున్నారు, మరియు—మరియు అది విశ్వాసమును తీసుకొనివస్తుంది. మంచిది. పిదప సరిగ్గా అది ఏమి చేస్తుందని దేవుడు వాగ్దానము చేశాడో, దానిని తీసుకొనిరాకుండా అది—అది ఉండలేదు.

135 ఇప్పుడు, గమనించండి! పరిపూర్ణ విశ్వాసము స్వచ్ఛమైనది, ప్రేమ ఎంత స్వచ్ఛమైనదో అది కూడా అంతే స్వచ్ఛమైనది. చూశారా? ఇప్పుడు, మీరు ఎవరినైనా ప్రేమించినప్పుడు, మరియు మీరు...మీరు మీ భర్తను ప్రేమిస్తారు లేదా మీరు మీ భార్యను ప్రేమిస్తారు. ఇప్పుడు, దానిని "నీవు చేయడంలేదు" అని ఎవరును మీకు చెప్పనవసరం లేదు, ఎందుకనగా మీరు దానిని చేస్తున్నారు, మరియు మీరు దానిని చేస్తున్నారని మీకు తెలుసు.

136 ఇప్పుడు, నేను మిమ్మల్ని ఇట్లు అడిగినయెడల ఏమిటి, "నీవు—నీవు దానిని చేస్తున్నావని నీవు ఎలా నిరూపించగలవు?"

137 "ఓ, అతని కొరకు నేను జీవిస్తున్న జీవితము ద్వారా నేను దానిని నిరూపిస్తాను." చూశారా? "నేను ఒక నమ్మకమైన, నిజాయితీగల భార్యను. నేను ఒక విశ్వాసనీయమైన, నిజాయితీగల భర్తను, మరియు అదియే నేను—నేను నా భార్యను ప్రేమిస్తున్నానని; లేదా నేను నా భర్తను ప్రేమిస్తున్నానని నాకు నిరూపిస్తుంది." చూడండి, మీరేమైయున్నారన్నది మీ జీవితమే నిరూపిస్తుంది. క్రైస్తవ్యము కూడా అదే విషయమును చేస్తుంది. చూశారా? మీ విశ్వాసము, మీరు ఒకరిపై ఒకరు నమ్మకమును కలిగియుంటారు, అది స్వచ్ఛమైనది. మరియు అది ఒక వాస్తవమైనది, అయితే మీరు దానిని కలిగియున్నప్పటికినీ, మీరు దానిని మరొకరికి చూపించలేరు, మరియు మీ క్రియలే దానిని నిరూపిస్తాయి.

138 మరియు మీ భాగస్వామి పట్ల మీకు ఉన్నట్టి ప్రేమ వలె, మీరు స్వచ్ఛమైన, సంకరములేని విశ్వాసమును కలిగియున్నప్పుడు, అప్పుడు మీ ప్రవర్తన ద్వారా మీరు దానిని నిరూపిస్తారు. మీరు ఇక ఎంతమాత్రము సణగరు, అది జరిగిపోయినదని మీకు తెలుసు, కేవలం అలా కొనసాగుతారు. విషయం ఎలా కనిపించినప్పటికీ అనవసరం, ఎవరు ఏమి చెప్పినా అనవసరం, ఏమి జరిగినదో మీకు తెలుసు. నీవు నీ భర్తను ప్రేమిస్తున్నావని ఎంతగా ఎరుగుదువో; అది జరిగిపోయినదని కూడా నీవు అంతే ఎరుగుదువు, నీవు ప్రేమిస్తున్నావని ఎంతగా నీవెరుగుదువో...చూడండి, ప్రేమ మరియు విశ్వాసము

రెండూ కలిసి ఉండవలసియున్నవి. అవి రక్తసంబంధులైయున్నవి, వారు ప్రేమించుకొనుచున్నారు. ప్రేమ విశ్వాసమును ఉత్పత్తి చేస్తుంది.

139 సాతానుడు మనలను శోధించినప్పుడు, యేసు చేసినట్లుగానే, మనము కూడా పరిపూర్ణ వాక్యములో పరిపూర్ణ విశ్వాసముతో వాడిని ఎదిరించవలసియున్నాము. దేవుని వాక్యము పరిపూర్ణమైనది. ఈ పరిపూర్ణ వాక్యములో మనము పరిపూర్ణ విశ్వాసమును కలిగియుండి, మరియు సాతానుడిని ఎదిరించవలసియున్నాము.

140 ఇప్పుడు మనకు వీలైనంత తొందరగా, మనము త్వరపడదాము.

141 ఆయన వాక్యములో——లో ఆయనకున్న విశ్వాసము ద్వారా (ఆయన జయించెను), మనమును దేనినైనా జయించగలము: మరణమును, పాతాళమును, మరియు సమాధిని కూడా జయించగలము. దేవుడు దేవుడేయని మనము ఎరిగియున్నాము, దేవుని పరిపూర్ణమైన వాక్యములోనున్న ఆ పరిపూర్ణమైన విశ్వాసము ద్వారా, ఆయన తాను ఎదురుకున్న ప్రతిదానిని జయించాడు. మరణము ఆయన సన్నిధిలో అసలు నిలువలేకపోయినది. రోగము ఆయన సన్నిధిలో నిలువలేకపోయినది. ఆయనలోనుండి ప్రభావము నదివలె ప్రవహించుచుండెను, నిరంతరము బయటకు ప్రవహిస్తూ, ఆయన వస్త్రమునుండి ప్రభావము బయటకు వెళ్ళుచుండెను. ఆయన నీడలో పడియున్న, ఈ ప్రజలు; అడుగువేసి, వారి వ్రేలుతో ఆయన వస్త్రమును తాకి మరియు స్వస్థత పొందుకున్నారు. ఆ స్త్రీ దానిని చేసినప్పుడు, అప్పుడు ప్రతీ ఒక్కరు ఆయన వస్త్రమును ముట్టుకోవాలని కోరారు, ఎందుకనగా స్థిరముగా ఆయననుండి ప్రభావము బయటకు వెళ్ళుటను, నదుల వలె ప్రవహించుటను వారు చూశారు. ఆయన అక్కడ, నడుస్తున్నాడు, పరిపూర్ణ విశ్వాసముతో ఒక ప్రపంచములో నడుస్తూ ఉన్నాడు, ఎందుకనగా ఆయనే వాక్యమైయున్నాడు.

142 మరియు ఇప్పుడు, "మీరు నాయందు నిలిచియున్న యెడల," ఆయన ద్వారా, ఆయన మీకు వాక్యమును తెచ్చాడు; "మరియు నా మాటలు మీలో నిలిచియున్న యెడల," అప్పుడు అదే రకమైన మార్గములో నడుస్తారు: ప్రభావములు మీలోనుండి ప్రవహిస్తాయి, దేవునియొక్క ఆశీర్వాదపు ఊటలనుండి వచ్చు నదులు మీనుండి ప్రజల వద్దకు ప్రవహిస్తూ ఉంటాయి. నా భావమును గ్రహిస్తున్నారా? మరియు మీరు దానిని నటించడంలేదు, మీరు దానిని ఊహించుకోవడంలేదు. అది వాస్తవముగా సంభవించుచున్నది, మరియు మీరు దానిని చూస్తున్నారు. మీరు దానిని కేవలం ఊహించుకుంటున్న యెడల, అది ఏ మేలు చేయదు; కానీ అది అక్కడ నిజముగా ఉన్నట్లయితే, అది నిజముగా జరిగింది.

143 ఇప్పుడు గమనించండి! చూడండి, దీనిని బట్టి, ఆయన నిలబడి ఇట్లు చెప్పాడు, "మీరు ఈ దేహమును (ఈ దేవాలయమును) పడగొట్టినయెడల, నేను మరలా మూడు దినములలో దానిని లేపుదును." ఎందుకని? ఆయనే (మెస్సీయా) దానిని చేస్తాడని లేఖనములు చెప్పినవి గనుక, ఆయన దానిని చేస్తాడన్న సంతృప్తిని కలిగియున్నాడు; "ఆయన ఆత్మను నేను పాతాళములో విడిచిపెట్టను, నేను నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యను." దేవుని వాక్యము ఎవరి

వద్దకు వస్తుందో, అటువంటి ఒక ప్రవక్త, అది జరుగుతుందని చెప్పాడు, మరియు ఆ వ్యక్తి తానే అని ఆయన ఎరిగియున్నాడు.

144 మరియు ఎప్పుడైతే...యేసు, తానే, ఇట్లు చెప్పాడు, "విశ్వాససహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును," లేదా "వారు రోగుల మీద చేతులుంచగా, వారు స్వస్థతనొందుదురు." అట్లైతే...

"నా మీద చేతులుంచబడినప్పుడు, నేను స్వస్థత పొందుతాను" అని అదే పరిపూర్ణమైన నమ్మకాన్ని మీరు కలిగియుండవలసియున్నది, ఎందుకనగా ఆయన అట్లు చెప్పాడు.

145 ఆయన ఇట్లన్నాడు, "మీరు ఈ దేహమును పడద్రోయండి, నేను దానిని లేపుతాను," ఎందుకనగా తానే మెస్సీయా అని ఆయన ఎరిగియున్నాడు. "నా పరిశుద్ధుని నేను కుళ్ళుపట్టనియ్యను"; ఆ పరిశుద్ధుడు తానే అని ఆయన ఎరిగియున్నాడు. "అతని ఆత్మను నేను పాతాళములో విడిచిపెట్టను"; ఆయన విడిచిపెట్టలేదు. ఆయన దానిని చేస్తాడని తాను ఎరిగియున్నాడు. మరణమును మరియు పాతాళమును జయించుటకు ఆయన అక్కడ ఉన్నాడని ఆయనకు నమ్మకమున్నది, ఇట్లన్నాడు, "మీరు కోరినయెడల, దానిని పడగొట్టండి, మూడు దినములలో నేను మరలా దానిని లేపుదును." ఓ, మై! "నా ప్రాణమును పెట్టుటకు నాకు అధికారము కలదు, లేదా దానిని మరలా తీసుకొనుటకు నాకు అధికారము కలదు"; తాను ఎవరైయున్నాడన్నది ఆయన ఎరిగియున్నాడు.

146 నీవు ఒక క్రైస్తవుడవు. యేసు నీ కొరకు చనిపోయినట్టి ఏ విమోచనా ఆశీర్వాదమునకైనా నీవు హక్కును కలిగియున్నావు. అదంతయూ నీదే! దాని కొరకు ఇదివరకే వెల చెల్లించబడినది, నీవు కేవలము దానిని నమ్మవలసియున్నది. దానిని ఊహించుకోవడం కాదు; కానీ దానిని నమ్మవలసియున్నది, మరియు అది నీదేనని ఎరుగవలసియున్నది మరప్పుడు దానిని నీవు స్వాధీనపరచుకోగలవు. ఓ, అదియే జయించు విశ్వాసమైయున్నది: తెలుసుకోండి! అవును.

147 అది జరుగునని ముందుగానే ఆయనకు తెలియును. అది జరుగునని ఆయనకు తెలియును గనుక, అది జరుగునని ఆయన ముందుగానే చెప్పగలిగాడు; మరియు ఆయన ముందుగా చెప్పిన ఏ విషయమైనా, అది నెరవేరినది. ఇప్పుడు, గమనించండి! ఆయన ఏమి చెప్పినప్పటికీ, ఆయన చెప్పినదానిని దేవుడు ఘనపరిచాడు. దాని గురించి ఆలోచించండి! యేసు ఏమి చెప్పినప్పటికినీ, దేవుడు దానిని నెరవేర్చాడు. అందునుబట్టియే, ఆయన మాటలు దేవుని మాటలని ఆయన ఎరిగియున్నాడు. ఇప్పుడు, గమనించండి! అదే లేఖనము తిరిగి మరలా మనలోనికి వచ్చుచున్నది, "మీరు ఈ పర్వతముతో చెప్పినయెడల." ఓ, మై! నేను——నేను దానిని కొద్దిగా నాననిస్తాను, మీరు చూడండి, ఎందుకనగా మనము ప్రార్థనా వరుసను కలిగియుండబోవుచున్నాము. మనము కూటమును ముగించి, మరియు రోగుల కొరకు ప్రార్థించెదము, వెళ్ళాలనుకున్నవారు... వెళ్ళవచ్చును.

148 చూడండి! ఆయన దేవుడిని సంతోషపరిచాడని ఆయన ఎరిగియున్నాడు. తన జీవితముపై ఏదియూ లేదని ఆయన ఎరిగియున్నాడు. దేవుడు ఇదివరకే సాక్ష్యమిచ్చాడు, "ఈయనే నా ప్రియకుమారుడు ఈయనయందు నేను

బహుగా ఆనందించుచున్నాను, ఈయన మాట వినుడి! ఈయన నా ప్రియ కుమారుడు ఈయనయందు నివసించుటకు నేను ఆనందించుచున్నాను," అది ఆయన బాప్తిస్మము తీసుకున్న దినమునైయున్నది. "ఇక్కడ నా నివాసమును ఏర్పరచుకొనుటకు నేను ఆనందించుచున్నాను, ఆయనలో ఏ దోషము లేదు."

149 ఇప్పుడు, అదే దేవుడు నీ యొద్దకు వచ్చి, నీలో నివసించుటకు ఇష్టపడినప్పుడు, నీ మాటను, నీ నిర్ణయమును ఘనపరచుటకు ఇష్టపడినప్పుడు ఇంకేమీ,...యెహోషువాయొక్క నిర్ణయం ఏమిటి? "సూర్యుడా నీవు అలాగే నిలువుము!" మరది అలాగే అక్కడ నిలిచినది. ఆమేన్! నిశ్చయముగా! మోషేయొక్క నిర్ణయము ఏమిటి? అతని కర్రను ఆ—ఒక నదిపైన ఆ *విధంగా* చాపి, పిదప దానికి "తెరుచుకొనుము!" అని చెప్పాడు మరియు అది తెరుచుకున్నది! చూడండి, మీరు ఏది అడిగినను. "మరియు మీరు ఈ పర్వతముతో 'కదలిపొమ్ము' అని చెప్పి, మరియు, మీ హృదయములో సందేహించకుండా, చూడండి, మీరు చెప్పినది జరుగునని నమ్మినయెడల, మీరు చెప్పిన దానిని మీరు పొందుకోగలరు." అది మిమ్మల్ని తిరిగి వాక్యములో ఉంచుతుంది. ఇప్పుడు, అది మీగడ తీసిన పాలు కాదు. చూశారా? అది మిమ్మల్ని వెనుకకు తీసుకొనివస్తుంది. బహుశా, అది నేరుగా మీ పైనుండి వెళ్ళిపోతుందని నాకు తెలుసు, చూడండి, ఎందుకనగా అది లంగరు వేయబడలేదు. అయితే నిజమైన, అసలైన విశ్వాసము సరిగ్గా ఇప్పుడే దానిని పట్టుకుంటుంది.

150 స్నేహితుడా, నేను దానిని చూశాను. ఇదిగో ఇక్కడ నా యెదుట బైబిలు గ్రంథము తెరువబడియున్నది. అది జరుగుట నేను చూశాను, మరియు అది సత్యమని నాకు తెలుసు. ఈ వర్తమానమును ముగించేలోపే నేను మరణించవచ్చని దేవునికి తెలుసని నాకు తెలుసు, కానీ అది సంభవించినదని నేను—నేను ఎరిగియున్నాను. స్వయంగా నేనే దానిని చూశాను. ఆ వాక్యము నెరవేర్చబడుచున్నదనుటకు నేను ఒక సాక్షినైయున్నాను, అది సత్యమని నాకు తెలియును: దానిని పలికి, అక్కడ నిలబడి మరియు సృష్టికర్త సరిగ్గా మీ కళ్ళముందే ఒక జీవముగల సృష్టిని ఉనికిలోనికి తెచ్చుట చూసాను; మీరు మీ తలను ఊపి మరియు ఆశ్చర్యపోయారు; మరియు పిదప చుట్టూ చూసి మరియు సరిగ్గా దీనివలెనే, మరొకదానిని ఉనికిలోనికి తెచ్చుటను చూశారు, ఎందుకనగా నీవు అలా చెప్పియున్నావు; మరియు ఇటు ప్రక్కకు తిరిగి ఇట్లు చెప్పాను, "అక్కడ మరొకటి కలుగును గాక," మరి చూడగా, అది అక్కడ కలిగినది! ఇప్పుడు, అది సత్యమైయున్నది.

151 ఓ, మనము ఎక్కడ ఉండవలసియున్నది? పరిపూర్ణ విశ్వాసము అక్కడ ఉన్నది. దర్శనము కాదు, "మాట మాత్రం పలుకుము," అక్కడ ఉడుతను ఎన్నడూ చూడలేదు. ఆయన *ఈ* లేఖనాన్ని, అది ఏమైయున్నదో, చెప్పాడు, మరియు "దానిని పలుకుము, మరియు సందేహపడవద్దు గాని; నీవేదైతే పులుకుతావో, అది అక్కడ ఉండును." మరియు నేను దేవుడిని ఆయన మాట వద్దనే తీసుకున్నాను, మరియు అది అక్కడ ఉన్నది. అది నిజము. అది అంతే శక్తివంతముగా ఉన్నది... మరియు స్నేహితుడా, మీ కాపరిగా చెప్పుచున్నాను, యెహోషువా సూర్యుడిని ఆపినప్పుడు అది ఎంత శక్తివంతముగా ఉన్నదో అది సరిగ్గా అంతే శక్తివంతముగా ఉన్నది; ఎందుకనగా ముందుగానే సూర్యుడు అక్కడ ఉన్నాడు, ఆ మూలకాలు

కదులుచున్నవి, మరియు అతడు ఆ కదలికను ఆపివేశాడు. కానీ ఇదైతే, అక్కడ లేని ఒకదానిని ఆయన అక్కడకు తీసుకొనివచ్చాడు, ఆయన సృష్టించాడు! ఏదియు లేకుండా, ఏదో ఒక దినమున, భూమి మీదనున్న ధూళిని తీసుకొని, మరియు నేను సమాధి చేయబడిన తరువాత, నన్ను తిరిగి మరలా జీవమునకు పిలువగల దేవునితో సంబంధము కలిగియున్నందుకు నేను ఎంతగానో ఆనందిస్తున్నాను, అది అదే విశ్వాసము. ఓ, మై! అది అదేయైయున్నది.

నా విశ్వాసము నీవైపు చూస్తున్నది,
ఓ కల్వరి గొఱ్ఱెపిల్లా,

152 మీరు పలికి మరియు సందేహపడకండి, కానీ మీరు పలికినదానిని నమ్మండి, మీరు పలికినదానిని మీరు పొందుకుంటారు. చూడండి, అది జరుగునని నమ్మండి!

153 కీర్తనలలో, దావీదు, ఆయన గురించి పలికాడు. మరియు దానితో, ఆయన తన శక్తిని తీసుకొని మరియు ఆయన ఇతరులకు పరిచర్య చేసాడు. ఆయన దానిని తన వరకు మాత్రమే ఉంచుకోలేదు గాని, ఆయన దానిద్వారా ఇతరులకు పరిచర్య చేసాడు; ఇంకా ఇతరులను రక్షించాడు, సంపూర్ణముగా రక్షించాడు, మరియు ఆయన ఇప్పుడు కూడా అదే కార్యమును చేయగలడు. మరియు తన వాక్యములో, విశ్వాసులకు అదే విశ్వాసమును వాగ్దానము చేసాడు, మరియు యోహాను-...యోహాను 14:12 లో ప్రకారంగా, ఆయన అట్లు చెప్పాడు; మార్కు 16; మరియు మార్కు 11:23 లో కూడా అట్లు చెప్పాడు, మనము ఇందాకే చదివాము.

154 ఇప్పుడు, గమనించండి. పాతనిబంధనలో ఆయన వారికి ప్రత్యక్షమైనట్లే, మరియు క్రొత్తనిబంధనలో ఆయన ప్రత్యక్షమైనట్లే, ఇప్పుడు మనకును ఆయన అదే రూపములో ప్రత్యక్షమయ్యాడు; మరియు అదే వాక్యము ద్వారా, అదే క్రీస్తును చూపించాడు. మరియు క్రీస్తే పరిశుద్ధాత్మయని నేను మీకు ప్రకటించుచున్నాను. క్రీస్తు అను—అను పదమునకు "అభిషక్తుడు" అని అర్థం; అభిషేకించబడిన ఒక వ్యక్తి, ఆయనే క్రీస్తు, అభిషక్తుడు. అది సత్యమని ఎంతమందికి తెలుసు? అదియే-...అభిషేకించబడినవాడు, అభిషేకించబడిన ఒక వ్యక్తి ఉంటాడు. దేనితో అభిషేకించబడినాడు? అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో బైబిలు గ్రంథము ఇలా చెప్పినది, నజరేయుడైన యేసు, దేవునిచేత అంగీకరించబడినట్టి ఒక మనుష్యుడును, పరిశుద్ధాత్మతో అభిషేకించబడినవాడునుయై, ముందుకుసాగి గొప్ప సూచకక్రియలను మరియు కార్యములను చేశాడు, చూడండి, దేవుడు ప్రత్యక్షపరచబడటమే, ఆయన ఈ మనిషిలో ఉన్నాడని నిరూపించినది.

155 మరియు ఇప్పుడు, మనము అదే ఆత్మ ద్వారా అభిషేకించబడినవారము అవుతున్నాము, అభిషేకించబడిన మెస్సీయాలము; యేసుక్రీస్తుయొక్క పునరుత్థానమును ప్రకాశింపచేయుటకు, చివరి దినపు మెస్సీయాలము; ఆయన మృతునిగా లేడు కాని, ఆయన పరిశుద్ధాత్మ రూపములో, తన ప్రజలలో ఉన్నాడనియు; ఆయన తన వధువులో కదలాడుచున్నాడనియు, ఆయన, తననుతాను ఆమెలోనికి క్రుమ్మరించుకుంటూ, ఆమెతో ఒక ప్రేమ వ్యవహారములో ఉన్నాడని చూపించుటకైయున్నది. వివాహ విందుకై వారిద్దరూ

ఒక్కటగుచున్నారు; మరియు అదే వాక్యములో, అదే దేవుని ద్వారా వాగ్దానము చేయబడిన, అవే సూచనలు, ఆయనయొక్క అవే కార్యరూపనలను చేయుచున్నవి.

156 దానిని నమ్మడం తప్ప, మనం చేయడానికి ఏమియూ లేదు, మరియు అది పదార్థమని "దానిని నమ్ముట", మరి అదే ఒక పరిపూర్ణ విశ్వాసమును సృష్టిస్తుంది. మనము ఎంత——ఎంత ఎంతగా మొద్దుబారిపోయామో ఒకసారి ఆలోచించండి; కేవలం ఇప్పుడు ఒక్క నిమిషం దాని గురించి ఆలోచించండి.

157 ఇప్పుడు, మనము చూద్దాం. ఆయన అన్ని విషయములను మంచిగా జరిగించలేదా? ఆయన మనకు చెప్పిన ఏ విషయమైనా, ఆయన ఎలాగైతే దానిని చెప్పాడో సరిగ్గా అలాగే జరుగలేదా? ఆయన వాటిని చేయలేదా, మరియు ఆ గొప్ప అగ్ని స్తంభము మన మధ్య ఉండి మరియు సరిగ్గా ఆయన చేస్తానని వాగ్దానము చేసినట్లే జరిగించలేదా? మనము దానిని చూడలేదా? విజ్ఞానశాస్త్రము దానిని తీయలేదా, ఏమి జరుగబోతుందో ముందుగానే చెప్పబడిన తరువాత, అక్కడికి వెళ్ళి మరియు వార్తా పత్రికలలో మరియు మ్యాగజీన్లలో కూడా దానిని ప్రచురించారు, వాటిని తీసుకొనివచ్చి మరియు వాటిని చూపించారు, మరి అది జరుగుటకు కొన్ని నెలల క్రితమే మీకు చెప్పబడలేదా? పాతనిబంధనలో మరియు క్రొత్త నిబంధనలో ఆయన ఎలాగైతే చేసాడో, సరిగ్గా అలాగే ఆయన చేయలేదా? మరియు అది ఖచ్చితంగా ఆయనే! అదే పరిశుద్ధాత్మ వచ్చి, మరియు వివేచించువాడైయున్నాడు. "మరియు దేవుని వాక్యము సజీవమై, రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగలదై, హృదయముయొక్క తలంపులను మరియు ఆలోచనలను శోధించుచున్నది." ఇది నిజము కాదా? ఇది అదే దేవుడు కాడా? ఇప్పుడు, ఇది ఎక్కడినుండో వచ్చిన ఒక అపరిచితుడు కాదు, ఇది ఆయనే, ఆయన ఇక్కడున్నాడు. ఆయన ఇక్కడున్నాడు, ఒక పరిపూర్ణమైన విశ్వాసమును సృష్టించుటకు దీనిని చేస్తున్నాడు. నేను ఆయనను అనుభూతి చెందుచున్నాను. ఆయన ఇప్పుడు ఇక్కడ ఉన్నాడని నాకు తెలుసు. ఆయనయొక్క ఆత్మ ఇక్కడున్నదని నాకు తెలుసు. ఆయన సమస్త విషయాలను ఎరిగియున్నాడని నాకు తెలుసు. ఆమేన్! మరియు ఆయన ఏదో కార్యమును చేయగోరుతున్నాడని——అని నాకు తెలుసు. ప్రజలలో ఈ విశ్వాసముయొక్క పరిపూర్ణతను సృష్టించుటకు——సృష్టించుటకు, ఆయన ఒక కార్యమును చేస్తూ ఉన్నాడు.

158 ఎనిమిది ఆత్మలు రక్షించబడిన, నోవహు దినములలో వలే, మనము నిత్యత్వములోనికి నడిచి వెళ్ళబోవుచున్నామా? సొదొమనుండి ముగ్గురుతో బయటకు వచ్చిన లోతు వలే, మనము బయటకు రాబోవుచున్నామా? ఆరుగురు విశ్వాసులతో, యోహాను దినములలో వలే, మనము బయటకు రాబోవుచున్నామా? మనము నమ్ముదాము, ఏలయనగా ఆయన క్రియలు పరిపూర్ణమైనవి! ఆయన వాక్యమైయున్నాడని, ఆ వాక్యమైయున్నాడని చూపిస్తూ, అవి ప్రతిదినము మనయెదుట పరిపూర్ణముగా ప్రత్యక్షపరచబడుచున్నవి! హెబ్రీ పత్రిక, 4వ అధ్యాయము, ఇట్లు చెప్పుచున్నది.

> *...దేవుని వాక్యము...రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి,...హృదయముయొక్క తలంపులను, ఆలోచనలను సైతం శోధించుచున్నది.*

159 దాని గురించి ఆలోచించండి! దేవుని వాక్యము అదియే, హృదయముయొక్క తలంపులను వివేచించునదైయున్నది. “ఏలయనగా దేవుని వాక్యము సజీవమై మరియు బలముగలదై మరియు రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను, కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను, ఆలోచనలను వివేచించుచున్నది.” వాక్యము శరీరమాయెను! హల్లెలూయా! ఒక పరిపూర్ణమైన ఎత్తబడుట కొరకు, మీకు, ఒక పరిపూర్ణమైన విశ్వాసమును తీసుకొనివచ్చుటకు, భౌతికమైన సూచనలు, భూసంబంధమైన సూచనలు, లేఖనానుసారమైన సూచనల ద్వారా వాక్యము మానవ శరీరములో పరిపూర్ణముగా పని చేయుచున్నది.

160 మనము ఎందుకని దీనివైపు చూడకూడదు? ఒక మర్మయుక్తమైనది కాదు; మీరు...మిమల్ని దానిని నమ్మకుండా చేయునట్లు ప్రయత్నించడానికి, లోకములో ఉన్న ప్రతీదానిని, దయ్యము నీ ముందు ఉంచాడు. వాడు ఒక కూటమును తీసుకొనివచ్చి మరియు వాడు మీ ముందుంచగల ప్రతీదానిని మీ ముందు విసురుటకు ప్రయత్నిస్తాడు. దానిని మీనుండి దులుపుకోండి! బైబిలు ఇట్లు చెప్పుచున్నది, “లేచి, మీకు మీరుగా దులుపుకొనుడి.” మిమ్మల్ని మీరు గిల్లుకోండి.

161 ఆయనయొక్క ఆత్మ ఇక్కడున్నది, ఆయన నిన్ను ఎరిగియున్నాడు. నీవు ఒకే ఒక్క విషయాన్ని చేయవలసియున్నది, మరియు అదేమిటనగా దానిని నమ్మి మరియు దానిని అంగీకరించడమే. ఆయన ఎరిగియున్నాడు. మీరు దానిని నమ్ముచున్నారా? నీలో ఏమున్నదో ఆయనకు తెలుసు, నీవేమైయున్నావో ఆయనకు తెలుసు, నీ కోరిక ఏమిటో ఆయనకు తెలుసు, నీకు ఏమి అవసరమున్నదో ఆయనకు తెలుసు.

162 జిమ్, ఆ బిడ్డ గురించి ఆయన ఎరిగియున్నాడని నీవు నమ్ముచున్నావా? నీవు ఇక్కడికి రావడానికి ముందు, తనకు నూట ఐదు డిగ్రీల జ్వరమున్నదని చూశావు. ఆయన ఆ బిడ్డను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? ఈ రోజే, ఆ బిడ్డకు వచ్చినది, అనారోగ్యంతో ఉన్నది. అది తనను విడిచిపెడుతుంది. నేను కేవలం అటు చూశాను మరియు వారు ఇంటి వద్ద బయలుదేరడానికి ముందు, వారేమి చేసారో చూశాను. ఇప్పుడు, అది వాస్తవము.

163 శ్రీమతి లిటిల్, ఆ మధుమేహ వ్యాధి పైన దేవుడు నీకు జయమునిస్తాడని నీవు నమ్ముచున్నావా? నీ ప్రక్కనే ఒక స్త్రీ కూర్చొనియున్నది, ఆమెకు నీవు తెలియదు, అయితే ఆత్మ ఆమె పైన ఉన్నాడు. ఆమె దేనికొరకు చింతించుచున్నదనగా... కంటికో లేదా మరి దేనికో ఆపరేషన్ జరుగవలసిన ఒక చిన్న బిడ్డను ఆమె కలిగియున్నది. ఆమె చికాగోనుండి వచ్చినది. “సజీవమై, రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను బహు బలముగలదై; వివేచించునదైయున్నది.” అది ఏమిటి? అది వాక్యము! మీరు దానిని నమ్ముచున్నారా? నిశ్చయముగా.

164 అక్కడ తరువాతి వరుసలో ఒక స్త్రీ కూర్చొనియున్నది; ఆమెకు కంటి ఆపరేషన్ జరిగినది, అయితే అది బాగా జరుగలేదు. అయితే నీవు——నీవు దానిని నమ్మినట్లయితే, అది...నీవు——నీవు బాగవుతావు. నీవు దానిని నమ్ముచున్నావా? మంచిది. ఆమె, ఆమె దాని గురించే ఆలోచిస్తున్నది.

165 శ్రీమతి పెకెన్ పఫ్, అది నీ కొరకు కాదు, అది ఇక్కడ కూర్చొనియున్న ఈ

మనువడు కొరకైయున్నది. నీవు దాని గురించి ప్రార్థిస్తున్నావు, అయితే దేవుడు ఆ బిడ్డను బాగుచేస్తాడని నీవు నమ్ముచున్నావా? అతనిలో ఉన్న సమస్య ఏమిటో దేవుడు నాకు చెప్పగలడని నీవు నమ్ముచున్నావా? వైద్యులకు అది తెలియదు; లేదండి. అది నిజము. ఊపిరితిత్తుల వాపు. అది నిజము. అతడు ఒక రక్త సమస్యను కలిగియున్నాడు. నిజము! వారు అతణ్ణి పాఠశాలకు పంపించాలా వద్దా అని వారు అయోమయ స్థితిలో ఉన్నారు. "సజీవమైనదై, రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను, బహు బలముగలది."

166 ఒక స్త్రీ తన ఆహారమును తీసుకోలేకపోవుటను నేను చూస్తున్నాను. ఆమె ఎక్కడో ఉన్నది, ఆమె ముఖము ఎక్కడున్నదో నన్ను గుర్తించనివ్వండి. అవును, అక్కడ వెనుక కూర్చొనియున్నది. ఆమె పేరు శ్రీమతి. ల్యూవెలెన్. ఆమె తన హృదయమంతటితో నమ్ముచున్నది, ఆ ఉదర సమస్య నిన్ను విడిచిపెడుతుంది. ఆమేన్!

167 సరిగ్గా ఈమెకు ఎదురుగా ఇక్కడ ఒక స్త్రీ కూర్చొనియున్నది, సరిగ్గా ఇప్పుడు నావైపు చూస్తున్నది, ఆ చివరన కూర్చొనియున్నది; ఆమె కళ్ళజోడును పెట్టుకొనియున్నది. ఆమె కీళ్ళవాపు వ్యాధిని కలిగియున్నది. అది నీ ఎడమ చేతికి ఉన్నది; అది ఇంతకుముందు ఉండినది, ఇప్పుడు అది లేదు. అవును, నీవు నమ్మినట్లైతే!

168 ఆ వెనుకనున్న, ఆ చిన్న బిడ్డ సంగతి ఏమిటి? ఆ బిడ్డ ఓహియో నుండి వచ్చినది; కంటిలో క్యాన్సరును కలిగియున్నది. దేవుడు ఆ బిడ్డను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? ఆయన దానిని చేస్తాడు, నీవు దానిని నమ్ము. ఓహియోలో గల, ఆశ్లాండ్ నుండి! దేవుడు ఆ బిడ్డను బాగుచేస్తాడని నీవు ఇప్పుడు నమ్ముము, ఆయన దానిని చేస్తాడు. అది ఏమిటి? "బహు బలముగలది, మరిదేనికన్ననూ సజీవమై..."

169 ఇక్కడ ఒక స్త్రీ కూర్చొనియున్నది, ఆమెను ఏదో తాకినది, ఆమె తన భుజాలలో సమస్యను కలిగియున్నది. అది నిజము. అది నిజమేనా? మంచిది, దానిని నమ్ముము, మరియు అది విడిచిపెడుతుంది. చూశారా? "దేవుని వాక్యము, హృదయపు తలంపులను మరియు ఆలోచనలను వివేచించునదైయున్నది."

170 ఇప్పుడు, ఈ భవనములో ఏ విధమైన ప్రార్థనా కార్డులు లేవు. ప్రార్థించడానికి...ప్రార్థనా కార్డులను ఇవ్వడానికి ఎవరు లేరు. క్రమములో ఉంచవలసియుంటేనే తప్ప, మేము ఇక్కడ వాటిని ఉపయోగించము. మీరు ప్రార్థింపబడాలని కోరుచున్నారా? శరీరములోనుండి వాక్యము ప్రత్యక్షపరచబడుచుండగా, ఎంతమంది ప్రార్థింపబడాలని కోరుచున్నారు? ఇక్కడున్న ఈ వరుసవారందరూ లేచి ఇటువైపు రండి, ప్రార్థింపబడాలని కోరుచున్నవారు, మొదట ఈ మధ్యదారిలో నుండి, నేరుగా ఇక్కడికి రండి. పిదప, దాని తరువాత, వారి వెనుక ఇక్కడున్న ఈ మధ్యదారిలోనివారు రావాలని నేను కోరుచున్నాను. పిదప వారిది అయిపోయిన తరువాత, ఇక్కడున్న ఈ నడుమనున్నవారిని రానివ్వండి.

171 "సజీవమైనది, బహు బలముగలది,..." రెండంచులు-గల ఒక ఖడ్గము దానిని చేయగలదా? లేదు, అయ్యా! అయితే దేవుని వాక్యము దానిని చేయగలదు.

ఎందుకని? అది దేవుని వాక్యమైయున్నది గనుకనే. ఇప్పుడు, దానిని మీరు నమ్ముచున్నారా?

172 *ఆ గొప్ప వైద్యుడు! టెనెస్సీలో*——లో దిగువనుండి వచ్చిన ఆ సహోదరి ఎక్కడ ఉన్నది, అంగ్రెన్ లేక డౌనింగ్ సహోదరి? "ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు."

173 ఆ రాత్రి ఫోర్ట్ వేన్ లో, దానిని నేనెన్నడూ మరచిపోలేను ఆ చిన్న ఆమిష్ అమ్మాయి లేక డన్‌కార్డ్ అమ్మాయి అక్కడ కూర్చొని, "ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు ఇక్కడున్నాడు," అనే ఆ పాటను వాయిస్తున్నది, ఆ చిన్న అబ్బాయి స్వస్థపరచబడ్డాడని వినడంతో, ఆమె పైకి గెంతులేసినది, పరిశుద్ధాత్మ ఆమెపై కుమ్మరించబడినది, ఆమె అందమైన జుట్టు ఆమెయొక్క భుజాల మీదుగా పడినది, అయినప్పటికీ ఆ పియానో ఒక్క రాగమును కూడా తప్పిపోలేదు. "ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు, ఆ దయగల యేసు." సహజాతీతమైన శక్తి ఆ పియానో బటన్లను కదిలిస్తూ, "ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు," పాటను వాయించినది.

174 చూడండి, ఆ...నీవు నమ్ముచున్నావా? [ఎవరో ఇట్లు చెప్పుచున్నారు, "...?... అవును, నేను నమ్మాలని కోరుచున్నాను."——సంపా.] నీవు కోరుచున్నావా? చూశారా? ఇప్పుడు గుర్తుంచుకోండి, మీరు వచ్చినప్పుడు...ఇప్పుడు, మీరు దానిని నమ్మకపోతే, ఇక్కడకు రాకండి, మీరు కూర్చొనియుండండి. ఇలా అనుకోండి, "నేను రావడంలేదు. ఏదో ఊరకే నేను దీనిలోనికి రావడంలేదు. దీనిని నమ్ముతూ, నేను వచ్చుచున్నాను." నేను...

175 బైబిలు ఇట్లు చెప్పినది, "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును. వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థతనొందుదురు." అది ఖచ్చితముగా సరియే. ఇప్పుడు, అది షరతులతోనున్నది, "నీవు దానిని నమ్మినయెడల." ఇప్పుడు, నేను దీనిని నమ్ముచున్నాను. నేను దీనిని నమ్ముచున్నానని, దేవుడే మీకు దీనిని నిరూపించాడు. మీరు చూశారా? ఇది ఆయన వాక్యమని చూపించుటకు, ఆయన తన వాక్యాన్ని ప్రత్యక్షపరిచాడు. ఇది అదేనని నిరూపించుటకు, లేఖనముయొక్క నెరవేర్పైయున్నది. ఇప్పుడు, నీవు వచ్చినప్పుడు నీవు దానిని నమ్ముము. నీవు అలా చేస్తావా? మరియు పిదప నేను మీ మీద చేతులుంచినప్పుడు,...పరిశుద్ధ గ్రంథము సరిగ్గా దానినే చెప్పియున్నది.

176 సహోదరుడా నెవిల్, అభిషేకించే నూనెను ఇక్కడ మీరు కలిగియున్నారా? దానిని తీసుకుని, మరియు ఈ వేరొకవైపుగా రమ్ము, మనము సరిగ్గా లేఖనాన్ని నెరవేర్చుదాము. ఇక్కడ ఈ ప్రక్కకు రమ్ము, మరియు ప్రతీ వ్యక్తి అలా దాటి వెళ్తుండగా వారిని అభిషేకించుము, మరియు మనము వారి కొరకు ప్రార్థించుదాము. ఇప్పుడు, మీలో ప్రతీ ఒక్కరూ విశ్వాస సహితమైన ప్రార్థనను పొందుకున్నారని, నేను నిశ్చయత కలిగియుండుటకు, విశ్వాసులైనవారందరూ ఒకరి మీద ఒకరు మీ చేతులను ఉంచుకోండి. కేవలం దగ్గరకు జరిగి, ఒకరి మీద ఒకరు మీ చేతులు ఉంచుకోండి. మరికొద్ది నిమిషములలో ఇక్కడే మనము ఒకదానిని కనుగొనబోవుచున్నాము.

177 మనము నమ్ముచున్నదాని విషయములో, నా సంఘము ఎంత అభివృద్ధిలో

ఉన్నదో నేను చూస్తాను; ప్రజలు ఎంత ముందంజలో ఉన్నారో చూస్తాను; వారు ఆ ఖడ్గమును తీసుకొని, మొదటి వరుసలోనికి వెళ్ళి మరియు ఈ విధంగా చెప్పుటకు ఎంత సిద్ధంగా ఉన్నారో చూస్తాను, "సాతానా, నేను నీతో సవాలు చేయుచున్నాను. చూశావా? నేను నీతో సవాలు చేయుచున్నాను! నీవు——నీవు నన్ను ఇక ఎంతమాత్రమూ అవిశ్వాసపడునట్లు చేయలేవు." ఈ కార్యములు దేనికొరకు చేయబడినవి? ప్రజలు నమ్ముట కొరకే గదా. అది వాక్యమైయున్నది. నేను మీకు సత్యమును, వాక్యమును బోధిస్తున్నానని చూపించేది అదే. వాక్యము శరీరమైనది, మీలో శరీరమును ధరించినది; వాక్యమైనది; మీలో జీవమును దాల్చినది, నాలోను జీవమును దాల్చినది. చూశారా?

*ఆ గొప్ప వైద్యుడు!* మంచిది, ఇప్పుడు మన తలలను వంచుదాము.

178 ప్రభువైన యేసు, ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు, నీవే ఆ వైద్యుడవు. నేను నీ వాక్యమును బోధించాను మరియు నీవు ఇక్కడ ఉన్నావని, నీవు నిన్నా నేడు; నిరంతరము, ఒక్కటేరీతిగా ఉన్నావని, మరియు నీవు విఫలము కావని; నీ వాక్యము ప్రకటించినది. ప్రభువా, నీవు మమ్మల్ని ఎన్నడూ విఫల పరచలేదు. మరియు ఇప్పుడు, ఒకరిపై ఒకరు చేతులుంచుకొనిన వీరిలో ప్రతీ ఒక్కరు, దేవుని ఆశీర్వాదాలు వారిపై ఉండునుగాక. మరియు మేము వస్తుండగా, మరి వారు విశ్వాసులైయున్నారు. సంఘకాపరి మరియు నేను, మరి మేము వారిని నూనెతో అభిషేకిస్తూ, మరియు వారిని ఈ వరుసలోనుండి పంపించుచున్నప్పుడు, పరలోకపు దేవుడే ఇక్కడ నిలిచియున్నాడని తెలుసుకొనుటకు, దానిని నమ్మే విశ్వాసముతో ప్రతీఒక్కరూ ఇక్కడనుండి దాటి వెళ్ళుదురుగాక. ప్రతీ ఒక్కరు తమనుతాము దులుపుకొందురు గాక. ప్రభువా, ఈ ఒక్కసారి వారిని ఆ విధంగా చేయనివ్వవా? వారిని చేయనిమ్ము...ప్రభువా, ఒక్కసారి, దానిని వారిలో నానిపోనిమ్ము. ప్రభువా, ఏమి జరుగుతుందో చూడగలుగునట్లు, వారి కన్నులు తెరువుము, గ్రుడ్డివారిగా ఉండక, తడబడకుండా, పునరుత్థానుడైన యేసుక్రీస్తు సన్నిధియొక్క వాస్తవికతను చూచెదరు గాక. యేసు నామములో, దీనిని అనుగ్రహించండి, ప్రభువా. ఆమేన్.

179 మీరు ఆ పరిపూర్ణ విశ్వాసమును కలిగియున్నారని మీకు అనిపించనంతవరకు, మీరు ఈ వరుసలోనికి రాకూడదని యేసుక్రీస్తు నామములో నేను మీకు ఆజ్ఞాపించుచున్నాను, ఎందుకనగా మీరు కేవలం వారి సమయాన్ని, వేరొకరి సమయాన్ని వృధా చేస్తున్నారు. మీరు అలా చేయకండి! మరియు...నేను మీకు బోధించినంత కాలం, నేను మీకు చెప్పినది ఎప్పుడైనా జరుగకుండా ఉన్నదా? ఖచ్చితంగా! ప్రభువు దానిని చేసాడు. ఆయన దానిని నా కొరకు చేయలేదు, నేను నమ్ముచున్నాను. నేను మీకు చెప్పుచున్నది సత్యమని మీరు నమ్మునట్లు, ఆయన దానిని మీ కొరకే చేసాడు. ఇప్పుడు, మీరు దానిని నమ్మండి, అంతా బాగుంటుంది, మరియు అది...మీరు బాగవుతారు. మీరు ఇక్కడికి వచ్చినప్పుడు, మీ అవిశ్వాసమును సరిగ్గా క్రింద ఇక్కడున్న ఈ...ఒక ఆత్మసంబంధమైన జేబులో పడవేయండి. మీరు దానిని చూడలేరు, కానీ అది అక్కడున్నది. ఆ నూనె మిమ్మల్ని తాకినప్పుడు, సరిగ్గా అక్కడే మీ అవిశ్వాసమును పడవేయండి. దానిని పారవేసి మరియు మీరు బాగయ్యారనే పరిపూర్ణమైన విశ్వాసముతో నడిచి వెళ్ళండి. మీరు దానిని చేస్తారా? అలాగైతే, ప్రభువు

మిమ్మును దీవించును గాక.

180 మంచిది, పాటలను నడిపించగల వారిని నేను అడుగబోవుచున్నాను, కేవలం...సహోదరుడా, ఆ గొప్ప బోధకుడు, ఎక్కడున్నాడు...? అతని పేరేమిటి? కాప్స్, సహోదరుడు కాప్స్. అతడు వరుసలో ఉన్నాడా? అది ఏమిటి? సహోదరుడు కాప్స్, ఇక్కడకు రండి, మరియు మేమందరమూ ప్రార్థించుచుండగా (సంఘము కొరకు) అక్కడ నిలబడి మరియు ఈ పాట పాడండి, "ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు".

181 వారు దానిని నడిపించుచుండగా, ఇప్పుడు ప్రతిఒక్కరూ మీ హృదయముతో పాడండి. ఊరకే పాడి, ఇట్లనకండి, "నేను పాడబోవుచున్నాను, 'గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు, ఆ దయగల యేసు. కృంగిపోవుచున్న హృదయాలు ఉల్లసించునట్లు, దయగల యేసు, మాట్లాడుము.'" [సహోదరుడు బ్రెన్హామ్ గారు భావోద్వేగరహితమైన గానమును పాడి చూపించాడు—సంపా.] ఓ, ఓ, ఓ, మై!

182 మీ నోర్లు తెరచి పాడండి! సిద్ధంగా ఉండండి. మీ ఆత్మలో మెలకువ కలిగి పాడండి. "అవును, ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు, ఆ దయగల యేసు!" ఆయన ఇక్కడ ఉన్నాడని ఆయన నిరూపిస్తున్నాడు! నేను ఆయనను నమ్ముచున్నాను. ఆమేన్.

183 మంచిది. రానివ్వండి...విశ్వాసము గలవారు ముందుకు రండి.

184 యేసుక్రీస్తు నామములో, ఆమె స్వస్థత నిమిత్తము నేను ఆమె మీద నా చేతులుంచుచున్నాను.

యేసుక్రీస్తు నామములో, నేను ఆ వ్యాధిని ఖండిస్తున్నాను.

185 యేసుక్రీస్తు నామములో, స్వస్థత కొరకు, నేను నా సహోదరుని మీద చేతులుంచుచున్నాను.

186 యేసుక్రీస్తు నామములో, ఆమె స్వస్థత కొరకు నేను నా సహోదరి మీద చేతులుంచుచున్నాను.

187 యేసుక్రీస్తు నామములో, అతని స్వస్థత కొరకు నేను నా సహోదరుని మీద చేతులుంచుచున్నాను.

యేసు నామములో, స్వస్థత కొరకు నేను నా సహోదరి మీద చేతులుంచుచున్నాను.

యేసు నామములో, నా సహోదరి మీద నేను చేతులుంచుచున్నాను.

యేసుక్రీస్తు నామములో, ఆమె స్వస్థత కొరకు నేను నా సహోదరి మీద చేతులుంచుచున్నాను.

యేసుక్రీస్తు నామములో, నేను నా సహోదరుని మీద చేతులుంచుచున్నాను.

యేసుక్రీస్తు నామములో, నా సహోదరి మీద నేను చేతులుంచుచున్నాను.

188 యేసుక్రీస్తు నామములో, స్వస్థత కొరకు నా సహోదరుని మీద చేతులుంచుచున్నాను.

యేసుక్రీస్తు నామములో, నా సహోదరి మీద చేతులుంచుచున్నాను.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుక్రీస్తు నామములో!
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

189 యేసు క్రీస్తు నామములో, నా ఈ సహోదరుడిని, స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో!
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

190 యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము. అతడు బాగవును గాక.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా ఈ సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

191 యేసు నామములో, ఈ చిన్న బిడ్డను స్వస్థపరచుము. దేవా, దానిని దయచేయుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, ఈ చిన్న బాలుని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, ఈ చిన్న బాలికను స్వస్థపరచుము.
192 యేసు నామములో, నా ఈ సహోదరిని, స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
193 యేసు నామమున, నా ఈ సహోదరుడిని, స్వస్థపరచుము, ప్రభువా.
యేసు నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామమున, ప్రభువా, నా సహోదరుడిని, స్వస్థపరచుము.
యేసు నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
దేవుని మహిమార్థమై...?...ప్రభువా, యేసు నామములో.
194 యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరుస్తున్నాను. దానిని వదిలేయ్.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, ఈ చిన్న బిడ్డను స్వస్థపరచుము.
యేసుని నామమున, ఈ సహోదరిని స్వస్థపరచుము.

యేసుని నామమున, ఈ సహోదరిని స్వస్థపరచుము.

195 యేసుక్రీస్తు నామములో, ఈ సహోదరిని స్వస్థపరచుము.

యేసుని నామమున, సహోదరిని స్వస్థపరచుము...?...

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, ప్రభువా, మా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము, అతడిని బాగుచేయుము.

196 యేసుక్రీస్తు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము, ప్రభువా.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసుని నామమున, నా ఈ సహోదరిని, స్వస్థపరచుము.

యేసు నామములో, ఈ చిన్న బాలికను స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసుని నామమున, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసుని నామమున, ఈ బిడ్డను స్వస్థపరచుము.

197 ప్రభువా, యేసు నామములో, ఈ బిడ్డను స్వస్థపరచుము.

యేసు నామములో, ఈ చిన్న బాలుడిని స్వస్థపరచుము.

ప్రభువా, యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

ప్రభువా, యేసు నామములో, నా సహోదరి కాలిన్స్‌ను స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసుక్రీస్తు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

198 మీ అవిశ్వాసమును ఇప్పుడే పారవేయండి.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

199 మీ అవిశ్వాసమును ఇప్పుడే డబ్బాలో పడవేయండి. ముందుకు వెళ్ళండి. పరిపూర్ణ విశ్వాసమును తీసుకోండి.

యేసు నామములో, దానిని తీసుకో. అది జరుగునుగాక.

యేసు నామములో, దానిని దయచేయుము, ప్రభువా.

యేసు నామములో, దానిని దయచేయుము, ప్రభువా.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము, ప్రభువా.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము!...?...

యేసు నామములో, దీనిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

200 సహోదరుడా, నీవు దీవించబడుదువుగాక. ప్రభువా, యేసు నామములో, సహోదరుడు కాక్స్‌ను స్వస్థపరచుము. దేవునికి స్తోత్రం!

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

201 ఇప్పుడు, గుర్తుంచుకోండి, ఒక ఉద్దేశ్యము కొరకు, నేను నాకు తెలిసినంతమట్టుకు, విశ్వాసములో ప్రతి అణువును దీనిలో పెట్టుచున్నాను.

యేసు నామములో, ఈ చిన్న బాలికను స్వస్థపరచుము.

యేసు నామములో, ఈ సహోదరిని స్వస్థపరచుము.

202 దేవా, ఈ బిడ్డ మీద నా చేతులను ఉంచుచున్నాను. అలాగే, యేసు నామములో, తను స్వస్థపరచబడును గాక. ఆమేన్.

యేసు నామములో, ఈ చిన్న బాలికను స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా ఈ సహోదరుడిని స్వస్థపరచుము.

203 ఆ చిన్న పాపకా? మీ వద్దనే పైకెత్తి పట్టుకోండి. ప్రభువా, నీ మహిమార్థమై, యేసుక్రీస్తు నామములో, వారిని స్వస్థపరచుము.

యేసు నామములో, మా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, మా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసూ, నా చిన్న సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

204 యేసుక్రీస్తు నామములో, ఆమె స్వస్థత కొరకు నేను అడుగుచున్నాను.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము, ప్రభువా.
యేసు నామములో, నా చిన్న సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుక్రీస్తు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

205 యేసుక్రీస్తు నామములో, నా సహోదరుడిని, ఈ పిల్లవాడిని స్వస్థపరచుము.
యేసు నామములో, వారిని స్వస్థపరచుము, ప్రభువా.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుని నామమున, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసుక్రీస్తు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
నా సహోదరిని స్వస్థపరచుము.

206 నా సహోదరిని స్వస్థపరచుము. వారియొక్క___?___ప్రభువా, యేసు నామములో, వారిని దీవించుము.

యేసు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.
యేసు నామములో, మా సహోదరుడిని స్వస్థపరచుము.
యేసు నామములో, మా సహోదరుడిని స్వస్థపరచుము, ప్రభువా.
యేసుక్రీస్తు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము, ప్రభువా.
యేసు నామములో, అతనియొక్క విన్నపమును అనుగ్రహించుము.

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

207 మీ యొక్క అవిశ్వాసమును పడవేయండి. ఇప్పుడు నమ్ముచూ, రండి, దేవుడు దానిని అనుగ్రహిస్తాడు. దానిని నమ్ముచూ, రండి, దేవుడు దానిని అనుగ్రహిస్తాడు. నేను దానిని నమ్ముచున్నాను. నాకు తెలిసివిధంగా' విశ్వాసమంతటినీ నేను ఉపయోగిస్తున్నాను. "వారు రోగులపై చేతులుంచగా; వారు స్వస్థతనొందెదరు."

యేసు నామములో, నా సహోదరుడిని స్వస్థపరచుము.

యేసుక్రీస్తు నామములో, నా సహోదరిని స్వస్థపరచుము.

208 సహోదరుడా నెవిల్, ఈ దృశ్యము ఎలాగున్నది? డాచ్ సహోదరుడు, దేవుని కృపకు ఒక బహుమానమైయున్నాడు! ఈ మనిషి, ఒక వారము లేదా రెండు వారముల క్రితము చనిపోవలసినవాడు.

209 యేసుక్రీస్తు నామములో, దేవా, నీవు తప్పకుండా అతణ్ణి ప్రేమించియుంటావు, తండ్రీ, ఎందుకనగా, నీవు అతని కొరకు గొప్ప కార్యములను చేసావు. యేసుక్రీస్తు నామములో, నేను అతని మీద నా చేతులుంచుచున్నాను.

210 ప్రభువైన దేవా, యేసుక్రీస్తు నామములో, అతనియొక్క ప్రశస్తమైన భార్యపై, ఆమెయొక్క స్వస్థత కొరకు నేను ఆమెపై నా చేతులుంచుచున్నాను. ఆమేన్.

అయిపోయారా?

211 ఇప్పుడు, మనము మన తలలు వంచుదాము.

ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు,
ఆ దయగల యేసు;
కృంగిపోవుచున్న హృదయముతో ఆయన మాట్లాడి ఉల్లసింపచేయును,
ఓ, యేసుయొక్క స్వరమును వినుము.

సెరాపుయొక్క పాటలోని అతి మధురమైన స్వరము,
మర్త్యుల నాలుక మీద అతి మధురమైన నామము;
పాడబడినట్టి అతి మధురమైన గీతము,
యేసు, ధన్యకరమైన యేసు.

212 నేను మీకు చేసినది ఏమిటో మీకు తెలుసా? మీరు నన్ను "మీ సంఘకాపరి" అని పిలిచారు; మరి నేను అదే అయ్యున్నాను గనుక, మీరు సరిగ్గానే చెప్పారు. మీ సంఘకాపరినైన నేను, నేను ఆయన పనిని చేస్తున్నానని, యేసుక్రీస్తు ద్వారా గుర్తించబడినట్లైతే, అప్పుడు మీరు నా మాటను నమ్మండి. ఈ విశ్వాసపు క్రియను చేయుట ద్వారా, మీ మీద చేతులుంచుట ద్వారా, మిమ్మల్ని పీడించుచున్న ఆ వ్యాధులను మరియు బాధలను నేను ఖండించాను. అదేమైనప్పటికీ, మీ విన్నపమును, మీరు పొందుకుంటారని నమ్మండి, ఏలయనగా నమ్మువారికి సమస్తము సాధ్యమే. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు, మీరు అడిగినవాటిని పొందియున్నామని నమ్మండి. మరియు నేను వాటిని పొందుకున్నానని నేను నిజముగా నమ్ముచున్నాను, మరియు నా హృదయమందు మీలో ప్రతి ఒక్కరి స్వస్థతను నేను అంగీకరిస్తున్నాను, అది జరిగిందని, నేను అంగీకరిస్తున్నాను. నేను దానిని నమ్ముచున్నాను, నాలోనున్న సమస్తముతో నేను దానిని నమ్ముచున్నాను.

అలాగే, ఇక్కడున్న ఈ చేతి రుమాళ్ళ మీద నా చేతులుంచగా, నేను వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నాను, అవి సరిగ్గా ప్రజలయొక్క విన్నపములకు తగిన ప్రతిఫలాన్ని తీసుకొనివస్తాయని నేను నమ్ముచున్నాను. నేను——నేను దానిని నమ్ముచున్నాను.

213 ఇది ఆ మూడవ ఈడ్పులోనికి వచ్చుచున్నది! నేను——నేను దానిని నమ్ముచున్నాను. ఇప్పుడు ప్రార్థనా వరుసగుండా వెళ్ళిన మిమ్మల్ని, నేను మిమ్మల్ని ఒక యథార్థమైన ప్రశ్నను అడగాలని కోరుచున్నాను. మీ మీద చేతులుంచబడినప్పటి నుండి, మీలో ఏదో జరిగిందని, మీరు నిజముగా విశ్వసించి, మరియు ఇప్పుడు అనుభూతి చెందగలుగుచున్నారా? మీ చెయ్యి పైకెత్తండి!...?...విషయం ఇదే. దీనికొరకే మనము వేచియున్నాము. ఇప్పుడు, ఇది కాదు...ఇది కేవలం ఇప్పుడే వికసించడం ప్రారంభించినది. చూశారా? కేవలం ప్రారంభమైనది...నేను దీనిని ఒక ఉద్దేశము కొరకు చేశాను. ఒక ఉద్దేశము కొరకు నేను దీనిని చేశాను. నేను ఒకదానిని జరిగించుచున్నాను, చూడండి, అదేమిటనగా ఈ విశ్వాసముయొక్క శక్తిని తీసుకొని మరియు నేరుగా వెనుక ప్రారంభమునకు వెళ్ళి, లోపలికి వచ్చుటయైయున్నది; చూడండి, ఒక విధంగా అది మీరు ముందెన్నడూ దానిని ఆ విధంగా గమనించనటువంటి పరిధిలోనికి విశ్వాసమును హెచ్చించుటకైయున్నది. ఒక విశ్వాసము కాదు కానీ, ఒక పరిపూర్ణమైన విశ్వాసము, దానిని ఇక్కడ నిర్మించడమైనది. మరియు పరిపూర్ణమైన దేవుడు, ఒక పరిపూర్ణమైన హృదయముతో, ఆయనయొక్క పరిపూర్ణమైన వాక్యము ద్వారా, ఒక పరిపూర్ణమైన వాగ్దానాన్ని నిలబెట్టుకొనుటను గమనించండి, మరది రెండంచులు-గల ఖడ్గము కంటే వాడిగలదై హృదయముయొక్క తలంపులను వివేచించుచున్నది. ఏమిటి? ఇప్పుడు మనము పరిపూర్ణతకు వచ్చుచున్నాము, ఎందుకనగా ఎత్తబడుట కొరకు ప్రజలు దీనిలోనికి రావలసియున్నారు. సరిగ్గా ఇప్పుడు దానిని ఆపుచున్నది అదేయైయున్నది, అది ఆ సంఘము ఆ పరిపూర్ణమైన ఎత్తబడే విశ్వాసములోనికి వచ్చుటకొరకు వేచియుండుటయైయున్నది. దానికొరకు వేచియున్నది. దాని అర్థమేమనగా, కత్తిరించబడుటకు నాకు అనేక విషయములున్నవి, మీకు కూడా అనేకములున్నవి, అయితే కలిసికట్టుగా దేవుని కృప ద్వారా మనము దానిని సాధిస్తాము. ఆమేన్.

ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు,
ఆ దయగల...

214 ప్రభువైన యేసూ, నా ప్రశస్తమైన సహోదరుడిని దీవించుము. నీ పరిశుద్ధాత్మ ఈ సంఘకాపరిని బాగుచేసి, మరియు నీవు అతడిని పిలచిన పరిచర్యలో, అతణ్ణి ఆరోగ్యముగాను మరియు దృఢముగాను ఉంచును గాక. యేసు నామములో. ప్రభువా, నేను దానిపై హక్కును తీసుకుంటున్నాను. నేను అతడిని ప్రేమిస్తున్నాను. మేము దానిపై హక్కును తీసుకుంటున్నాము. అది సరియేనని మాకు తెలుసు. మేము ఇప్పుడు దానిని నమ్ముచున్నాము.

పాడబడినట్టి అతి మధురమైన గీతము,
ఓ యేసు, ధన్యకరమైన యేసు.

215 మీరు ఆయనను ప్రేమించడంలేదా? ఒకసారి ఆలోచించండి: సరిగ్గా ఇప్పుడు ఇక్కడ, మీ శరీరములో, మీ స్వస్థతయొక్క క్రియ, ప్రారంభమైనది, ఎందుకనగా అది జరుగునని ఆయన వాగ్దానము చేసాడు. మరియు ఇప్పుడు, చూడండి, ఈ రాత్రి నేనేమి చెప్పుచున్నానో మీరు పట్టుకున్నారా? దానియొక్క ఉపమానమును మీరు పొందుకున్నారా? చూడండి, "ఈ కొండతో మీరు ఇట్లన్నచో," చూడండి, సందేహించవద్దు, సందేహించవద్దు, అయితే మీరేమి చెప్పియున్నారో దానిని నమ్మండి. ఇప్పుడు దీనిని గమనించండి, ఐదు నిమిషముల కంటే తక్కువ సమయములోనే, వారిలో సరిగ్గా ఇప్పుడే ఒక క్రియ ప్రారంభమైందని, ప్రతీ చెయ్యి పైకి లేచినది. ఓ, మై! అదిగో అది ఆయనే. విషయం అదే! అది ఏమిటి? ఆ గొప్ప వైద్యుడియొక్క సన్నిధి.

216 ఓ, దేవునికి మన చేతులనెత్తి దానిని మరలా పాడుదాము.

ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపమున ఉన్నాడు,
ఆ దయగల యేసు;
కృంగిపోవుచున్న హృదయముతో ఆయన మాట్లాడి
ఉల్లసింపచేయును,
ఓ, యేసుయొక్క స్వరమును వినండి.

సెరాపు పాటలో అతి మధురమైన స్వరము,
మర్త్యుల నాలుక మీద అతి మధురమైన నామము;
పాడబడినట్టి అతి మధురమైన గీతం,
ఓ యేసు, ధన్యకరమైన యేసు.

217 ఇప్పుడు మనము ఒక్క నిమిషం అలాగే నిలబడి యుందాము. మన హృదయములో ఆయనను ఆరాధించుదాము. దాని గురించి ఆలోచించండి; దేవుడు, ఆయన ఇక్కడున్నాడు. ఆయన ఇక్కడున్నాడు. ఎవరు? వాక్యముగా తననుతాను గుర్తింపజేసుకున్నది ఎవరు? "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై, మన మధ్య నివసించెను, ఆయన నిన్నా, నేడు మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. వాక్యము రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగలదై, ఆలోచనలను మరియు తలంపులను వివేచించుచున్నది (నీవు దేనికొరకు ఇక్కడికి వచ్చావు, నీవు ఏ ఉద్దేశం కొరకు ఇక్కడున్నావు, నీవెవరవు)"; అది యేసుక్రీస్తును మెస్సీయాగా గుర్తింపజేసినది, మరియు ఈనాడు కూడా అది, నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్న అదే మెస్సీయాగా ఆయనను గుర్తింపజేస్తున్నది.

218 ఇక్కడున్న, ఆ గొప్ప వైద్యుడు, ఇట్లు చెప్పాడు, "నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడించును. వారు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థతనొందెదరు. మరియు నీవు ఈ కండతో, 'కదిలిపొమ్ము,' అని చెప్పి మరియు నీ హృదయములో సందేహపడకుండా, విశ్వసించగలిగితే చాలును." అసలు దారే లేనప్పుడు, లేదా నమ్మడానికి అసలు అక్కడ ఏ ఆధారము లేనప్పుడు, ఆయన ఉడుతలను సృష్టించగలిగితే; ఆయన నన్ను దేనినైతే పలుకమని సవాలు చేసాడో దానిలో నాకున్న విశ్వాసమే, నా స్వంత విశ్వాసమే, వెళ్ళి దానిని కలుగజేసినది. వాటిని పలుకమని ఆయన నాకు సవాలు చేసాడు. మరియు ఆయన వాక్యమునకు

విధేయతతో నేను ఆ సవాలును స్వీకరించాను, నేను వాటిని పలికాను, మరియు అవి ప్రత్యక్షమైనవి! అది సత్యమని పరలోకమందున్న దేవునికి తెలియును. మరి ఆయన రోగులను కూడా స్వస్థపరచలేడా? ఆయన ఈ విధానంలో విశ్వాసముతో నన్ను పైకెత్తగలిగితే, ప్రజలు ఆ పరిధిలోనికి ఎక్కలేకపోయినయెడల, అది వారి కొరకునూ అయ్యున్నది. వారు దానిని చేయలేకపోతే, ఆయన నా విశ్వాసమును ఉపయోగించుకోగలడు. ఆయన నన్ను ఆ స్థలమునకు ఎత్తగలడు, మరియు నేను మీ కొరకు ఎక్కుచున్నాను. మీ కొరకు నేను నమ్ముచున్నాను. మీ కొరకు నేను మాట్లాడుచున్నాను.

219 నేను మీ సహోదరుడను, మీ సహోదరుడిగా, ఒక మధ్యవర్తిగా నిలబడుచున్నాను, దేవునియెదుట మిమ్మల్ని ఉంచుటకు నాకు సాధ్యమైనంత శ్రేష్ఠముగా ప్రయత్నిస్తున్నాను. మరియు ఇప్పుడు నేను ఇక్కడ సరిగ్గా ధవళ సింహాసనము యెదుట నిలబడియున్నాను, మరియు ఆ...అక్కడున్న ఆ రక్తసిత్తమైన బలి అర్పణ వైపు నా వ్రేలును చూపిస్తూ, మరియు అది జరిగియున్నదని ఆయన నామము ద్వారా మాట్లాడుచున్నాను. అది జరుగవలసియున్నది, మరియు అది తప్పక జరుగవలసియున్నది. అది జరిగియున్నదని మీకు తెలుసు. అది జరిగియున్నదని నాకు తెలుసు, అలాగే మీకు కూడా అది జరిగియున్నదని తెలుసు, మరియు అది ఆలాగున ఉన్నది. అది నిజము. ఆమేన్.

...పాడబడినట్టి గీతం,
ఓ యేసు, ధన్యకరమైన యేసు.

సెరాపుయొక్క పాటలో అతి మధురమైన స్వరము,
మర్త్యుల నాలుక మీద అతి మధురమైన నామము;
పాడబడినట్టి అతి మధురమైన గీతం,
యేసు, ధన్యకరమైన యేసు.

220 మరియు దయ్యములు నీ నామములో మాకు లోబడుచున్నవి, మర్త్యుల నాలుక మీద అతి మధురమైన నామము. దయ్యములు...ఆ—అది మృతులను లేపుతుంది, అది రోగులను స్వస్థపరుస్తుంది, అది కుష్ఠు రోగులను శుద్ధులుగా చేస్తుంది, అది దయ్యములను వెళ్ళగొడుతుంది, అది క్రైస్తవులుగా చేస్తుంది. ఆకాశము క్రింద మరే ఇతర నామము లేదు. నేను దానిలో బ్రతుకుచున్నాను, దానిలో బాప్తిస్మము పొందాను, దానిని నమ్ముచున్నాను, దానిలో ఆరాధిస్తున్నాను. ఓ, నన్ను దానిలో భాగము కానిమ్ము. ప్రభువా, నన్ను నేను కోల్పోయి; మరియు నీలో అనగా, యేసుక్రీస్తు అనబడే ఆ నామములో, అభిషేకించబడిన మెస్సీయాలో, కనుగొనబడుదును గాక, తద్వారా నిన్నా నేడు మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్న యేసుక్రీస్తుయొక్క సౌందర్యమును ప్రతిబింబించుటకు: నేను, అవిశ్వాసమనే బురదగుండా, నా మార్గమున చొచ్చుకొనిపోవుదును గాక.

221 ఇప్పుడు దేవుడు మిమ్మల్ని దీవించును గాక. వచ్చే ఆదివారమున మీరు ఇక్కడికి వచ్చినప్పుడు, మీరు ఎలా స్వస్థపరచబడ్డారనియు, ఈ వారము ఏమి జరిగినదన్నదాని గూర్చియు సాక్ష్యమివ్వండి. ఏమి జరుతుందో గమనించి చూడండి. అది ముగిసినది! “నీకెలా తెలుసు?”

222 "దానిని చెప్పుము" అని ఆయన నాకు చెప్పాడు, మరియు దానిని నేను చెప్పాను. అంతే. అది అంతే. అది ముగిసిపోయింది. నేను దానిని నమ్ముచున్నాను. ఇప్పుడు, సంఘకాపరియైన, సహోదరుడు నెవిల్.

223 ఒక్క క్షణం. [ఒక సహోదరుడు అన్య భాషలో మాట్లాడుచున్నాడు. మరియొక సహోదరుడు దానికి అనువాదం చెప్పుచున్నాడు—సంపా.]

224 ప్రభువు నామము దీవించబడును గాక. మన చేతులను పైకెత్తి, ఒక్క నిమిషము ఆయనను ఆరాధించుదాము.

225 ప్రభువా, మేము నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. ప్రభువా, మేము నీకు ధన్యవాదములు చెల్లించుచున్నాము. తండ్రీ, నీకు కృతజ్ఞతలు. తండ్రీ, నీకు కృతజ్ఞతలు.

226 ఒక విశ్వాసిగా, ఈ వర్తమానము ఎంతసేపు పలుకబడినదో మరియు అది ఎటువంటి తాళములో పలుకబడినదో; మరియు ఆ అనువాదము, తిరిగి అదే విధంగా ఎలా వచ్చినదో మీరు గమనించారా? అది అంతే. అదేమిటో గమనించండి, సరిగ్గా వర్తమానముతో ఉన్నది; మరియు ఆ విషయము సత్యమనియు, ఆయన చేస్తానని దేనినైతే మీకు వాగ్దానము చేసాడో, ఆయన దానిని ఇదివరకే జరిగించాడనియు నిర్ధారించుచున్నది. అది వచ్చిన విధానమును గమనించండి, మరియు ఈ అనువాదము వచ్చిన విధానమును గమనించండి. అతడు ఎంతసేపు మాట్లాడినాడో గమనించండి, మరియు అతడు ఎన్ని మాటలు పలికాడో గమనించండి, చూడండి, అది ఖచ్చితంగా ఉన్నది.

నేను మరలా మిమ్మల్ని చూసేంతవరకు, ప్రభువు మిమ్మల్ని దీవించును గాక. ఆమేన్.

63-0825E పరిపూర్ణ విశ్వాసము
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2024 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org